Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :223 | సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | గురువారం 04 డిసెంబర్ 2025 | పేజీలు :12 | వెల రూ5 /-




## తొలి విడత ఏకగ్రీవాలు
# లెక్క తేలింది

### వికారాబాదలో 16.. జగిత్యాలలో ఒకటి

**హైదరాబాద్, డిసెంబర్ 3:**తొవిడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈక్రమంలో తొలి విడతలోని మొత్తం పంచాయతీల్లో 5 సర్పంచి, 133 వార్డు స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అలానే 129 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. ఏకగ్రీవాల్లో ఆదిలాబాద్ అత్యధికంగా 30 సర్పంచ్ స్థానాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఇదిలా ఉంటే తొలి విడతలో భాగంగా 133 వార్డులకు నామినేషన్ దాఖలు కాలేదు. ఇక మిగిలిన 37,179 వార్డులకు 85,428 మంది నామినేషన్లు వేశారు. తొలి విడత మిగతా3లో

## సెకండ్ కోసం..
# కమలం కసరత్తు

**హైదరాబాద్, డిసెంబర్ 3:** తెలంగాణ సర్పంచ్ ఎన్నికలపై అన్ని పార్టీలు సీరియస్‌గా ఫోకస్ పెట్టాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలంటే గ్రామాల్లో బలంగా ఉండాలని..సర్పంచ్ ఎన్నికల్లో అప్పర్ హ్యాండ్ కోసం అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే బీజేపీ కూడా తామేం తక్కువ కాదంటోంది. కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్తున్న కమలనాథులు..సర్పంచ్ ఎన్నికల్లో దాన్ని ప్రూవ్ చేయాలని భావిస్తున్నారట.బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి..2028 ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారట. ఇప్పటినుంచే కార్యాచరణ సిద్ధం చేసి వాటి అమలుకు నాయకులు సంసిద్ధంగా ఉండాలని డైరెక్షన్స్ ఇచ్చారట. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటితేనే..పార్టీని బూత్ లెవల్‌కు తీసుకెళ్లగలుగుతామని..అందుకోసం సర్పంచ్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారట.తెలంగాణలో బీజేపీకి ఎనిమిది మంది లోక్‌సభ, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఏడుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో బీజేపీ వాటా అంతంత మాత్రమే. ఇప్పటికీ ఆ పార్టీకి



సంస్థాగత నిర్మాణం అంత స్ట్రాంగ్‌గా లేదు. అయినా మోదీ వేవ్..బీఆర్ఎస్ క్యాడర్ ఓటమి నైరాశ్యంతో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చాయన్న చర్చ ఉంది. అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినప్పటి నుంచి కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని..రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు కమలనాథులు.కాంగ్రెస్‌కు మిగతా3లో

## ఐ బొమ్మ
# రవికి షాక్..




**హైదరాబాద్, డిసెంబర్ 3:** తెలంగాణ పోలీసులు ఐ బొమ్మ రవికి చుక్కలు చూపిస్తున్నారు. ఇన్ని రోజులపాటు చిత్ర రంగానికి రవి షాక్ ల మీద షాక్ లు ఇచ్చాడు. ఇప్పుడు అతడికి తెలంగాణ పోలీసులు దిమ్మతిరిగి పోయే విధంగా మాస్టర్ స్ట్రోక్ లు ఇస్తున్నారు. ఇప్పటికే రవిని కొద్దిరోజులుగా తమ కస్టడీలో ఉంచుకున్నారు తెలంగాణ పోలీసులు.. వివిధ అంశాల మీద విచారణ కొనసాగిస్తున్నారు. అతడి వెబ్సైట్ నిర్వహణ.. ఇతర మార్గాల ద్వారా సంపాదించిన సంపాదన.. ఇలా అన్ని విషయాలపై సమాధానాలు రాబట్టారు. కొన్ని విషయాలపై మిగతా3లో

## మాటలు
# వక్రీకరించొద్దు..

### టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్.......



**హైదరాబాద్, డిసెంబర్ 3:**పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా **BRS** పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు మిగతా3లో

# మళ్లీ...
# సెంటిమెంట



**హైదరాబాద్, డిసెంబర్ 3:**తెలంగాణ నేతలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడుతున్నారు. ఆయన క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు ఈ డిమాండ్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు దానిని కొనసాగిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై సంచలన ఆరోపణలు చేశారు. పవన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వమని.. అనుమతి సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. అసలు పవన్ కళ్యాణ్ కు రాజకీయాలే తెలియని తేల్చేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే నిజంగా వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై కోపంతో ఈ వ్యాఖ్యలు చేశారా? లేకుంటే బి ఆర్ ఎస్ ఈ విషయంలో ముందంజలో ఉందని భావించి చేశారా? అన్నది తెలియాల్సి ఉంది. మొన్నటి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఒక వ్యాఖ్య ఆయన నోటి నుంచి వచ్చింది. అదే ఇంతటి వివాదానికి కారణం అయింది. యధాలపంగా వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్ర జలాలు మూలంగా కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయి. పచ్చటి తోటలు సైతం ఖాళీ అయి అంద విహీనంగా కనిపిస్తున్నాయి. స్థానిక రైతుల విన్నపం మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ తోటలను పరిశీలించారు. ఈ క్రమంలోనే కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో కోనసీమ లాంటి అందమైన ప్రదేశం ఉండకపోవడంతో అక్కడి ప్రజలు ఎప్పుడూ బాధపడుతుంటారని.. ఆ దిష్టి తగిలినట్లు ఉందని అర్థం వచ్చేలా మాట్లాడారు. పవన్ కళ్యాణ్ సానుకూల దృక్పథంతోనే ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పై ఎటువంటి వ్యతిరేక భావనతో వీటిని చేయలేదు. అయితే బిఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి అయితే పవన్ కళ్యాణ్ కు బుర్ర లేదు అంటూ సంచలన కామెంట్స్ చేశారు. అటు తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఒంటరిగా పోటీ చేయలేడు కానీ అంటూ వైసిపి ట్యాగ్ లైన్ తో మాట్లాడారు. ఇప్పుడేమో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమాలపైనే మాట్లాడారు. క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో పవన్ కళ్యాణ్ సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరికలు పంపారు. ఆ ముగ్గురు ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలి? అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెబుతారా? అనేది హాట్ టాపిక్ అవుతోంది. ఎందుకంటే పవన్ వ్యతిరేక భావనతో ఆ వ్యాఖ్యలు చేయలేదు. కానీ తెలంగాణ నేతలు మిగతా3లో

## నా వ్యాఖ్యలపై
# అసత్య ప్రచారం చేస్తున్నారు..

### సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**ఢిల్లీ, డిసెంబరు3 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూ దేవుళ్లపై తాను మాట్లాడిన మాటలపై మరోసారి స్పందించారు. ఈ వ్యాఖ్యలపై సీఎం క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర భారతంలో కూడా తనను పాపులర్ చేస్తున్నారని.. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. హిందూ దేవుళు ,, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పానని గుర్తుచేశారు. పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను వివరించానని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని పలు సారూప్యతలు కలిగిన



దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని తాను చెప్పానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి. దిశానిర్దేశం చేశారు.ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు.



## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వారి
# వెంట నడుస్తాం..

### కేటీఆర్ భరోసా

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించేందుకు మనందరం ప్రతినబూనుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతికేలా వారి అభ్యున్నతి కోసం అనేక పథకాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు.కేసీఆర్ ఆనాడు మానవత్వంతో కూడిన పరిపాలన అందించారని కేటీఆర్ తెలిపారు. దివ్యాంగులకు అత్యధికంగా రూ.4016 పెన్షన్ ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక ఆసరా పెన్షన్ ద్వారానే దాదాపు రూ. 10 వేల కోట్లు అందించామని మిగతా3లో

## ప్రధాని మోదీతో సీఎం
# రేవంత్‌రెడ్డి కీలక భేటీ..



**ఢిల్లీ, డిసెంబరు3 :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్?రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ(బుధవారం) పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్? భారత్ ఫ్యూచర్? సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ -2047? గ్లోబల్? సమ్మిట్‌కు రావాలంటూ ప్రధాని మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్‌లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్? సమ్మిట్? ఆహ్వాన పత్రికను ప్రధానికి అందజేశారు ముఖ్యమంత్రి. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్? భారత్ -2047 లక్ష్యాలకు అనుగుణంగా ..? 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతోందని ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్? -2047 విజన్? డాక్యుమెంట్? రూపొందించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. నీతి అయోగ్? సలహాలు, సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్? డాక్యుమెంట్‌ను గ్లోబల్? సమ్మిట్‌లో ఆవిష్కరిస్తున్నట్లు ప్రధాని మోదీకి తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

సంపాదకీయం

# కన్నడలో కుర్చీలాట

కర్ణాటక రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మొన్నటిదా కా అధిష్ఠానం మాటకు కట్టుబడి ఉన్నామని అటు సీఎం సిద్ధరామయ్య.. ఇటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గంభీరంగా పేర్కొన్నప్పటికీ లోలోపల మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. హైకమాండ్ మాటకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్న డీకే శివ కుమార్ తాజాగా తన 'ఎక్స్' ఖాతాలో 'ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడ మే ప్రపంచంలో పెద్ద శక్తి' అని ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా సిద్ధరామయ్య.. 'మేము కర్ణాటకకు ఇచ్చిన మాట కేవలం నినాదం కాదు.. అదే మాకు సర్వస్వం' అని ట్వీట్ చేశారుఈ పరిణామాల నేపథ్యంలోనే కన్నడ రాజకీయం ఢిల్లీకి మారింది. 2023లో కర్ణాటకకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీకి మించి 23 సీట్లు అధికంగా సాధించి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి సిద్ధరామయ్యతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడైన డీకే శివకుమార్ శక్తికి మించి పనిచేశారు. దీంతో ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి కాగానే అధికార మార్పిడి జరగాలని ఒప్పందం కుదిరింది. ఒప్పందం మేరకు సిద్ధరామయ్య ఈ ఏడాది నవంబర్ వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆ తర్వాత సీఎం పగ్గాలను డీకేకు అప్పగించాలికానీ సిద్ధరామయ్య పార్టీ కేంద్ర నాయకత్వంతో భేటీ అయ్యి ఐదేళ్లు తానే సీఎంగా ఉండేలా అనుమతులు తెచ్చుకోవడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. ఇదే సమయంలో డిప్యూ టీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్ కూడా సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్ధంగా లేరనిపించింది. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో డీకే పాత్ర మరువలేనిది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అన్ని వర్గాలను కలుపుకుని పోయి సమన్వయంతో వ్యవహరించి పార్టీని విజయపథంలో నడిపించారు. అయితే అపార పరిపాలన అనుభవం కలిగిన సిద్ధరామయ్యకే సీఎం పదవి ఇచ్చేందుకు అధిష్ఠానం మొగ్గుచూపింది. హైకమాండ్ ఆదేశాలను తాను శిరసావహిస్తానని డీకే చెప్పడంతో సమస్య చల్లబడినట్లుగా అనిపించింది. ఈ నవంబర్ 20తో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి కావడంతో అధికార మార్పిడి అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. శివకుమార్‌ను పొలిటికల్ మాస్టర్ మైండ్‌గా అభివర్ణించినప్పటికీ.. పాలన విషయంలో సిద్ధరామయ్య ఒక మెట్టు ముందు ఉంటారు. జనతాదళ్ నుంచి బహిష్కరణకు గురై 2006లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిద్ధరామయ్య పార్టీలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య , డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం.నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హోం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది.ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ సోమవారం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సోమవారం విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు.2013లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంతో పాటు సీఎంగా ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించారు. ఇటు సిద్ధూ.. అటు డీకేల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలే ఇవాళ హైకమాండ్‌కు సీఎం మార్పు తలనొప్పిగా మారిపోయింది. 2006లో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.పాలనా ఒప్పందంలో భాగంగా రెండున్నరేళ్లు పూర్తయిన తర్వాత జేడీఎస్ అధినేత కుమారస్వామి అయిష్టంగానే సీఎం పదవి నుంచి తప్పుకొని ఆ బాధ్యతలు బీఎస్ యడ్యూరప్పకు అప్పగించారు. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్టంలో ఓబీసీలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీకి సభలో మొత్తం 137 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య అంగీకారం లేకుండా ముఖ్యమంత్రిని మార్చడం అనేది చాలా కష్టం.కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య కాంగ్రెస్‌ను హెచ్చరించింది. రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాల నేపథ్యంలో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించడానికి ఏ ప్రయత్నం చేసినా అది పార్టీపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వొక్కలిగ సంఘం కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు అన్యాయం జరిగితే.. వారు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించింది.ముఖ్యమంత్రిని మార్చాలని సిద్ధరామయ్య వర్గంపై ఒత్తిడి తెస్తే వారు అధిష్ఠానానికి పేర్ల జాబితాను సమర్పిస్తారని గత కొద్ది రోజులుగా మీడియా నివేదికలలో వెల్లడైంది. ఇందులో ఓ ప్రత్యామ్నాయంగా హోంమంత్రి జి.పరమేశ్వర్ పేరు ఉండవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. సిద్ధరామయ్య వర్గం ఏ పరిస్థితులలోనూ డీకే శివకుమార్‌ను తమ బాస్‌గా అంగీకరించడానికి సిద్ధంగా లేదు.అయితే కొన్ని రోజులకే జేడీఎస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం నుంచి బయటకు రావడంతో ప్రభుత్వం కుప్పకూలింది. తాజా పరిస్థితుల్లో కాం గ్రెస్‌లో అలాంటి అవకాశం లేనప్పటికీ హైకమాండ్ సీఎం మార్పుపై ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరముంది.

# నేడు ఘంటసాల 103వ జయంతి

## తెలుగువారికి తరిగిపోని మధురామృతం అందించిన గానగంధర్వుడు ఘంటసాల

ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం నెలకొల్పుతున్నాయి.ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ.8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్రి ఘంటశాల గురించి తెలసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్రి చాలా పేదవారు కావడంతో భోజన



వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు.1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ.2/–లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు.1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969–72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, ఆమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. 1969 నుండి ఘంటసాల తరచు అనారోగ్యానికి గురయ్యేవాడు. 1970లో అతనికి పద్మశ్రీ అవార్డు లభించింది. 1971లో ఐరోపాలో, అమెరికాలో ప్రదర్శనలు ఇచ్చి సంగీతప్రియులను రంజింపచేసాడు. 1972లో రవీంద్రభారతిలో ప్రదర్శన ఇస్తున్నపుడు గుండెనొప్పి అనిపించడంతో హాస్పిటల్లో చేరాడు. అప్పటికే మధుమేహంతో బాధపడుతూ ఉన్నాడు. చాలారోజులు చికిత్స అనంతరం హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయ్యాడు.అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలన్న కోరిక కలిగింది. భగవద్గీత పూర్తిచేసిన తర్వాత సినిమా పాటలు పాడకూడదు అనుకున్నాడు. 1973లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు మొదలైన హిట్ చిత్రాలకు పాటలు పాడాడు. 1974 నాటికి అతను ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూసాడు.

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే...

**ముంబై, డిసెంబర్ 3:**ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా %–% యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని




ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.


# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి....

### వరద బాధితులకు ఎక్స్‌పైర్ ఫుడ్

**లాహోర్, డిసెంబర్ 3:** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది. దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషధాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జనసేనలోకి హేమ....

**హైదరాబాద్, డిసెంబర్ 3:**సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు రాజకీయాల్లో రాణించారు. అయితే అందులో సక్సెస్ అయిన వారు కొంతమందే. ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చి మంత్రి స్థాయికి ఎదిగారు. ఆపై పవన్ కళ్యాణ్ సైతం ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారు. మెగా బ్రదర్ నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. వైసీపీ హయాంలో పోసాని కృష్ణ మురళి, అలీ, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ తదితరులు నామినేటెడ్ పదవులు అనుభవించారు. అయితే చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన వ్యక్తులు వివాదాస్పద ముద్రను చాటుకున్నారు. అయితే కొంతమంది ఇలా వచ్చి అలా మళ్లీ సినీ పరిశ్రమలోకి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటిగా గుర్తింపు తెచ్చుకున్న హేమ రాజకీయాల్లోకి వస్తారని తెలుస్తోంది. ఇటీవల తన మనసులో ఉన్న మాటను కూడా ఆమె బయటపెట్టారు. డ్రగ్స్ కేసులో ఇరుక్కుని.. కామెడీ పరంగా కూడా చాలామంది మహిళ నటీమణులు రాణించారు. అందులో హేమ కూడా ఒకరు. గత కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారు. జైలుకు కూడా వెళ్లారు. ఇటీవల ఆమెకు క్లీన్ చీట్ లభించింది.



అయితే ఇప్పుడు ఆమె మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించేందుకుగాను పవన్ కళ్యాణ్ ను కలుస్తానని చెబుతున్నారు. పనిలో పనిగా తన రాజకీయ ఆసక్తి, తన అభిలాషను సైతం పవన్ కళ్యాణ్ కు వివరిస్తానంటున్నారు. త్వరలో జనసేనలో చేరుతానని కూడా హింట్ ఇస్తున్నారు. అయితే ఆమెను జనసేనలోకి తీసుకుంటారా? లేదా? అన్నది చూడాలి. నటిగా గుర్తింపు.. గోదావరి ప్రాంతాలకు చెందిన హేమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కామెడీ టైమింగ్ ఉన్న నాటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2014 ఎన్నికల్లోనే ఆమె రాజకీయాల్లోకి వచ్చారు. సమైక్యాంధ్ర ఉద్యమ పార్టీ నుంచి పోటీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో గోదావరి జిల్లాలో ఓ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసిన హేమ నాలుగువేల వరకు ఓట్లు సొంతం చేసుకున్నారు. అయితే తర్వాత ఆమెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సైతం ఆఫర్లు వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఆమె మాత్రం జనసేనలో చేరుతారని ప్రచారం అన్నది సాగుతోంది. తనకు టీటీడీ బోర్డు మెంబర్ గా ఆసక్తి ఉందని ముందుగానే ప్రకటించుకున్నారట హేమ. చూడాలి ఆమె జనసేనలో చేరుతారా? లేదా? అన్నది.

వార్తాతరంగాలు



# సెకండ్ కోసం..
# కమలం కసరత్తు

- మొదటి పేజీ తరువాయి

ఆల్టర్నేట్ బీజేపీ అని ప్రూవ్ చేసుకోవాలంటే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మామూలుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా వస్తుంటాయ్. అయినప్పటికీ బీజేపీ ఈ స్థానిక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందట.అధికార కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్పుకోవాలంటే కనీసం సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవాలని భావిస్తున్నారట బీజేపీ లీడర్లు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరగనప్పటికీ అన్ని సర్పంచ్ స్థానాల్లో బీజేపీ మద్దతుదారులను నిలబెట్టాలని అనుకుంటున్నారట. అంతే కాకుండా బీఆర్ఎస్‌ను ఓవర్ కమ్ చేసి రెండో ప్లేస్‌లో నిలవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెప్పుకొవాలనుకుంటున్నారట.సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటికే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు వారివారి



నియోజకవర్గాల్లో కార్యాచరణను అమలు చేస్తున్నారట. ఇందులో భాగంగానే కేంద్రమంత్రి బండి సంజయ్ బీజేపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే పది లక్షల నజరానా ప్రకటించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు నియోజకవర్గాల్లోనే తిష్టవేసి పార్టీకి పట్టున్న దగ్గర గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతున్నారట.ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు వంటి నేతలు తమ నియోజకవర్గాల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని దగ్గర స్వయంగా పార్టీనే రంగంలోకి దిగి అభ్యర్థులను నిలబెట్టడం, అభ్యర్థులు లేని దగ్గర బరిలో ఉన్న స్థానిక లీడర్లకు పార్టీ మద్దతు ఇవ్వడానికి రెడీగా ఉన్నారట. బీఎల్ సంతోష్ చేసిన దిశానిర్దేశం ప్రకారం సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానంలో నిలవాలని పట్టుదలతో పనిచేస్తున్నారట. మరి కమలనాథుల కసరత్తు ఎంతవరకు వర్కౌట్ అవుతుందో.? ఏ మేరకు సత్తా చాటుతారో..వేచి చూడాలి.

## ఎందుకు సీఎం రేవంత్ రెడ్డి
# మాటల్ని వక్రీకరిస్తున్నారు

**: ఎంపీ చామల**

**ఢిల్లీ, డిసెంబర్ 3:** హైదరాబాద్‌లో నిన్న జరిగిన డీసీసీ నూతన అధ్యక్షుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్ని ఎందుకు వక్రీకరిస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రతీ విషయాన్నీ రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఆయన మండిపడ్డారు. హిందువుల్లో అనేక మంది దేవుళ్ళు, దేవతలు ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారు.. కులాన్ని, మతాన్ని ఇబ్బంది పెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని ఎంపీ స్పష్టం చేశారు. దీన్ని బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. 'తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బీజేపీ, బీఆర్ఎస్



ప్రయత్నాలు చేస్తున్నాయి.. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అన్ని ఎన్నికల్లో ఓడిపోయింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ దక్కలేదు. రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించి తెలంగాణ ప్రజల మనసుల్లో నెగిటివ్ అభిప్రాయాన్ని క్రియేట్ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని.. కాని తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలుసునని చామల అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు.. మెస్సి లాంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడిని తీసుకువచ్చి హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడిస్తున్నారని.. ఇదంతా హైదరాబాద్ కీర్తిని ఇనుమడింపచేస్తుందని ఎంపీ చెప్పుకొచ్చారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వారి వెంట నడుస్తాం..

- మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో 3% నుంచి 4% శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా అనేకమందికి సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించామన్నారు. కానీ, అధికారం కోసం దివ్యాంగులకు రూ.6 వేల ఫించను, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, బాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ లాంటివి ఆశ చూపి రెండేళ్లు అవుతున్నా దానిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం నినదిస్తుందని, సమస్యల పరిష్కారానికి వారి వెంట నడుస్తుందని భరోసా ఇచ్చారు.

# ఆర్థిక వృద్ధిలో దూసుకెళ్తోన్న భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలంగా, స్థిరంగా పెరుగుతున్నదని తాజా లెక్కలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. జీడీపీ భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో 5.6% వృద్ధి చెందింది ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. మునుపటి త్రైమాసికంలో 7.8% నుంచి కోలుకుంది. భారతదేశ రెండవ త్రైమాసిక జీడీపీ డేటా విడుదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ ధరల వద్ద జీడీపీ రూ.48.63 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.44.94 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు జీడీపీ, ప్రస్తుత ధరల వద్ద జీడీపీ రూ.85.25 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.78.40 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతోంది.ముఖ్యంగా ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఎకో సిస్టమ్.. వేగంగా విస్తరిస్తుండడం ఈ వృద్ధికి అద్దం పడుతోంది. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల, అల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ వంటి పెట్టుబడులు గత 10 ఏళ్లలో 31.24% తో పెరుగుతున్నాయి. 2015లో ఈ పెట్టుబడులు రూ. 1.54 లక్షల కోట్లు ఉండగా.. 2025లో పరాయ పెట్టుబడులు: రూ. 23.43 లక్షల కోట్లకు చేరాయి.ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, అనిశ్చితులు పెట్టుబడిదారులను సంప్రదాయ ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి బయటకు నడిపించి, కొత్త ప్రత్యామ్నాయాల వైపు మళ్లించాయి. స్టార్టప్ వ్యవస్థాపకులు, ప్రొఫెషనల్స్, యువ పెట్టుబడిదారులు మాత్రమే కాదు%ా% చిన్న పట్టణాల్లో కూడా ఆల్టర్నేటివ్ పెట్టుబడులపై ఆసక్తి భారీగా పెరుగుతోంది. పరిశ్రమ పదేళ్లలో 1.27 లక్ష కోట్ల నుంచి 8.37 లక్షల కోట్లుకు ఎగబాకింది అంటే.. ఎంత డెవలప్‌మెంట్ ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమ రంగం కూడా 49.23% తో అత్యంత వేగంగా విస్తరణ చెందింది.ఇక దేశంలో గృహ వినియోగ వంట గ్యాస్ వినియోగం కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్



అనాలిసిస్ సెల్ తాజా గణాంకాల ప్రకారం 2024%-%25లో దేశవ్యాప్తంగా గృహ గ్యాస్ వినియోగం 31.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరింది. ఇది కేవలం డిమాండ్ పెరుగుదలకే సంకేతం కాదు%ా% సురక్షిత, శుభ్రమైన వంట ఇంధనాల వైపు దేశం మొగ్గు చూపుతున్నట్టు కూడా సూచిస్తోంది.గత ఇరవై ఏళ్లలో దేశంలో గ్యాస్ వినియోగం దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2004%-%05లో 10.2 ఎంఎంటీ, 2013%-%14లో 16.3 ఉండగా.. పెద్ద ఎత్తున పెరుగుదల గత దశాబ్దంలోనే నమోదైంది. 2024%-%25 నాటికి వినియోగం 31.3 %వీమీ%కి చేరి%ా 2013-%14తో పోలిస్తే రెండింతలకు పైగా పెరిగింది. మోదీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా గ్యాస్ కనెక్షన్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఉజ్వల పథకం ద్వారా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో వంట గ్యాస్‌ను వినియోగించడం ప్రారంభించాయి. అదనంగా దేశంలోగ్యాస్ సరఫరా వ్యవస్థ గణనీయంగా బలోపేతమైంది. రిఫైనరీ సామర్థ్యం పెరగడం, పెద్ద గోదాములు, మెరుగైన పంపిణీ నెట్వర్క్ కారణంగా గ్యాస్ రీఫిల్ అందుబాటు సులభమైంది. ఇటీవలి కాలంలో గ్యాస్ ధరలు తగ్గటం కూడా డిమాండ్‌పై ప్రభావం చూపింది.ఈ నెలలో గృహ ఎల్ పీజీ ధరల్లో మార్పు లేకపోయినా, కమర్షియల్ గ్యాస్ ధరలు మాత్రం తగ్గాయి. మూడీస్ రేటింగ్స్ 2025 లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం దేశీయ వృద్ధి దాని ఆర్థిక స్థితిస్థాపకతను బలపరుస్తాయని మూడీస్ తెలిపింది. సెప్టెంబర్ చివరలో %+ూ% రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జీడీపీ వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని %ాదీ×% పరిశోధన నివేదిక అంచనా వేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయ రంగం మంచి ప్రదర్శన, వాణిజ్యం, హెూటల్, ఆర్థిక, రియల్ ఎస్టేట్ వంటి సేవలు కూడా దోహదపడ్డాయి. దేశ జీడీపీ లో గతంలో అత్యధిక వృద్ధి రేటు 2024 జనవరి-మార్చిలో 8.4 శాతంగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో చైనా జిడిపి వృద్ధి 5.2 శాతంగా ఉండటంతో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది 2024-25 ఏప్రిల్-జూన్ కాలంలో 1.5 శాతం నుండి పెరిగింది.విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను జీడీపీ సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం (%చీూ%) డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తం దేశ జీడీపీ 8.2 శాతం చొప్పున పెరిగింది.

## మళ్లీ... సెంటిమంట

- మొదటి పేజీ తరువాయి

మాత్రం దానిని తప్పుపడుతున్నారు. అయితే అదే తెలంగాణకు సీఎం గా వ్యవహరించిన కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీష్ రావు అయితే ఏపీతోపాటు ఏపీ ప్రజలను, ఇక్కడి నేతలను ఉద్దేశించి కారుకూతలు కోశారు చాలా సందర్భాల్లో. ఈ లెక్కన వారితో ఎన్నిసార్లు క్షమాపణ చెప్పించాలి? అయితే ఇప్పుడు ఏకంగా తెలంగాణ మంత్రి స్పందించడంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ప్రారంభం కావడం ఖాయం. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ స్పందించలేదు. జనసేన నేతలు సైతం పెద్దగా రియాక్ట్ కావడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ కు కూటమి నేతలు కూడా అనుకున్న స్థాయిలో అండగా నిలబడడం లేదు. స్పందిస్తే సెంటిమెంట్ బయటకు.. కచ్చితంగా ఇప్పుడు ఏపీ నుంచి స్పందిస్తే మాత్రం మళ్లీ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించి రాజకీయంగా చలికాచుకోవాలని చూస్తోంది బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఎందుకైనా మంచిది అని కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ విషయంలో సెంటిమెంటు అస్త్రాన్ని కెసిఆర్ బయటకు తీస్తే మాత్రం.. అందులో తమ ప్రయోజనం పదిల పరుచుకోవాలని కాంగ్రెస్ భావించింది. అందుకే జగదీశ్వర్ రెడ్డి స్పందించిన తరువాత మాత్రమే ఎమ్మెల్యే తో పాటు మంత్రి స్పందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అయితే దీనిపై మౌనమే మేలని పవన్ కళ్యాణ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పైగా తెలంగాణ సమాజం తప్పు పట్టేలా మాత్రం పవన్ వ్యాఖ్యలు లేవు. ఆ వ్యాఖ్యల్లో ఉన్న ద్వందర్థాలతో రాజకీయం చేయాలని చూసింది బి ఆర్ఎస్. జాగ్రత్త పడింది కాంగ్రెస్. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు.

## తొలి విడత ఏకగ్రీవాలు లెక్క తేలింది

- మొదటి పేజీ తరువాయి



నామినేషన్ల పరిశీలన పూర్తయిందితెలంగాణ పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. ఈక్రమంలో తొలి విడత పంచాయతీలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక తొలి విడతలో భాగంగా 4,236 పంచాయతీలకు, 37, 179 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా 5 పంచాయతీలకు, 133 వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. కారణం ఇక్కడ నామినేషన్లు వేయలేదు.తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక వివరాలు వెల్లడించింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 5 సర్పంచ్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎస్ఈసీ తెలిపింది. అలాగే 133 వార్డుల్లోనూ పోటీకి ఎవరూ ముందుకు రాలేదని.. ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 37, 440 వార్డులకు గాను 133 మినహా మిగతా 37,179 స్థానాలకు.. 85,428 మంది నామినేషన్లు వేశారు.తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 4,236 పంచాయతీల్లో.. 5 మినహా మిగతా 4,231 సర్పంచ్ స్థానాలకు గాను 22,330 మంది నామినేషన్లు వేశారు. ఇదిలా ఉంటే.. 129 సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో అవి ఏకగ్రీవం కానున్నాయి. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత ఈ వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించింది.ఈ నెల 3వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. అలానే రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారంతో ఈ గడువు ముగిసింది. ఇక తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 129 సర్పంచి స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏకగ్రీవాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు.సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పంచాయతీల విషయానికి వస్తే.. ఆదిలాబాద్ జిల్లా అత్యధిక ఏకగ్రీవాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో ఏకంగా 30 చోట్ల ఒక్కొక్కరే నామినేషన్లు వేశారు. ఆ తర్వాత స్థానాల్లో వికారాబాద్ (16), నిర్మల్ (9), కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నారాయణపేట, సిద్ధిపేట, నిజామాబాద్ 6 చొప్పున ఉన్నాయి. ఇక కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో 5 చొప్పున ఏకగ్రీవాలయ్యాయి. ఆ తర్వాత ఖమ్మం, రంగారెడ్డి (4), నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి (3), వరంగల్, మంచిర్యాల, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, (2), ఉమ్మడి వరంగల్‌లోని నాలుగు గ్రామాలు, జగిత్యాలఒక్కొక్కటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి.

## ఐ బొమ్మ రవికి షాక్..

- మొదటి పేజీ తరువాయి

మాత్రం రవి దాటవేత ధోరణి ప్రదర్శించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా వెబ్సైట్లో కొత్త సినిమాలు అప్లోడ్ చేసే విధానం.. ఇతర దేశాలలో ఉన్న సర్వర్లు.. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసి సాగించిన సంపాదన.. ఈ విషయాలపై పోలీసులు ప్రశ్నిస్తే రవి సమాధానాలు చెప్పకుండా దాటవేత ధోరణి ప్రదర్శించినట్టు తెలుస్తోంది. పోలీసులు అడిగిన ప్రతి ప్రశ్నకు తెలియదు, గుర్తుకులేదు, మర్చిపోయాను అనే తీరుగా సమాధానాలు చెప్పినట్టు తెలుస్తోంది. అందువల్లే తెలంగాణ పోలీసులు అతడి దగ్గరనుంచి మరిన్ని వివరాలు రాబట్టడానికి కస్టడీకి సమయం కోరినట్లు తెలుస్తోంది.. అయితే తాజాగా రవిపై పోలీసులు మరో మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసులలో అతడికి 14 రోజులపాటు రిమాండ్ విధించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రవి మంచు విష్ణుకు సంబంధించి కన్నప్ప, దిల్ రాజు సినిమా గేమ్ చేంజర్, నాగచైతన్య సినిమా తండేల్ లను పైరసీ చేసినట్టు తెలుస్తోంది. వారి ఫిర్యాదు మేరకు రవి మీద పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. దీంతో అతడికి నాంపల్లి కోర్టు మరో 14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఇప్పటికే రవికి బెయిల్ మంజూరు చేయకూడదని.. అలా చేస్తే అతడు విదేశాలకు వెళ్లిపోయి ఆధారాలను తారుమారు చేస్తాడని ప్రభుత్వ తరపు న్యాయవాది న్యాయస్థానానికి విన్నవించారు. అయితే రవికి బెయిల్ మంజూరు చేసే విషయానికి సంబంధించి బుధవారం కోర్టులో విచారణ సాగుతుందని సమాచారం.. అయితే ఇప్పటికే కొంతమంది లాయర్లు రవి తరపున వాదించడానికి సిద్ధమయ్యారు. కొంతమంది ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. రవిని అరెస్ట్ చేసిన తర్వాత సోషల్ మీడియాలో అతడికి అనుకూలంగా ఉద్యమం మొదలైంది. పోలీసులు హెచ్చరించినప్పటికీ రవి తరపున ఉద్యమం చేసేవారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా పోలీసులను సైతం సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు.. కొందరైతే రవిని రాబిన్ హుడ్ తరహాలో కీర్తిస్తున్నారు. అతడు గొప్ప పని చేశాడని.. చాలామందికి దూరమైన ఎంటర్టైన్మెంట్ అందుబాటులోకి తీసుకొచ్చాడని వ్యాఖ్యానిస్తున్నారు.

## మాటలు వక్రీకరించొద్దు..

- మొదటి పేజీ తరువాయి

సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు

## నా బార్డ్ నిధులతో గోదాములు




**హైదరాబాద్, డిసెంబర్ 3:**తెలంగాణలో మూడేళ్లలో ధాన్యం ఉత్పత్తి మూడు రెట్లు పెరిగినప్పటికీ వాటిని నిల్వ చేసేందుకు అవసరమైన మేరకు గోదాములు లేవు. దీంతో కొత్తగా 26 గోదాములను నిర్మించేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు చేస్తోంది.వీటిలో 12 గోడౌన్లను ప్రభుత్వ నిధులతో, మరో 14 గోదాములను నాబార్డు నిధులతో నిర్మిస్తుంది. వీటి కోసం రూ.295.68 కోట్లు ఖర్చుచేస్తుంది. 2.91 లక్షల టన్నుల స్టోరేజీతో గోదాముల నిర్మాణం జరగనుంది. వేర్ హౌజింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 గోదాములను, 1.51 లక్షల టన్నుల స్టోరేజీ సామర్థ్యంతో నిర్మిస్తారు. నాబార్డు సహకారంతో 14 గోదాములను రూ.140 కోట్ల రుణాలతో 1.40 లక్షల టన్నుల సామర్థ్యంతో ఉండేలా గోడౌన్ల నిర్మాణం చేపట్టారు.పర్యావరణ అనుకూల పంథాలో వీటి నిర్మాణం ఉంటుంది. అందులోని పంటలకు ఎలుకలు, చీడపీడల బెడద లేకుండా చేసేందుకు గాలి వెలుతురు ఉండేలా స్టోరేజ్ వృథాను నివారించేలా నిర్మిస్తారు.కాగా, 2024–25 ఏడాది తెలంగాణలో 190 లక్షల టన్నుల ధాన్యంతో పాటు 30 లక్షల టన్నుల మక్కల దిగుబడి వచ్చింది. అలాగే, 28 లక్షల టన్నుల పత్తితో పాటు 20 లక్షల టన్నుల ఇతర పంటల దిగుబడి వచ్చింది. వాటిని నిల్వచేసుకోవడానికి గోదాములు సరిపోవడం లేదు.రైతులు ప్రతి ఏడాది పంటలను నిల్వచేసుకోవడానికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గోదాములు అవసరాల మేరకు లేకపోవడంతో పంట తేమ పెరగడం, తడిసిపోవడం, ఎలుకలు, పురుగులు పడుతున్నాయి.ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో తెలంగాణ వ్యాప్తంగా 24.59 లక్షల టన్నుల సామర్థ్యమున్న 253 గిడ్డంగులు ఉన్నాయి. అయితే, అవి సంప్రదాయ నమూనాలో ఉండడంతో, వాటి నిర్వహణలో ఇబ్బందులు వస్తున్నాయి.

## రాహుల్ , ప్రియాంక తో సీఎం రేవంత్ భేటీ



**న్యూఢిల్లీ:**ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి ఆహ్వాన పత్రికను అందించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమ
## తొలి అమరుడు శ్రీకాంత చారి



**వనపర్తి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు.శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డిరి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ దీక్షను భగ్నం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి అనాటి ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ కె.సి.ఆర్ కి మద్దతుగా ఆత్మార్పణ చేసుకున్నమొట్ట మొదటి తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత చారి అని కొనియాడారు. శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ ఉద్యమం కె.సి.ఆర్ నాయకత్వములో విద్యార్థి లోకం ఉవేత్తున ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత చారి పేరు ఉంటుందని నిరంజన్ రెడ్డి గారు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,న్యాయవాదులు వెంకట్ రామ్ రెడ్డి, అనంత రెడ్డి,మాజీ కౌన్సిలర్స్అవుల. రమేష్ ,నాగన్న యాదవ్,కంచ.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్, ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్,మంద.రాము,చిట్యాల.రాము,హరీఫ్ పాషా, ఎ. కే.పాషా, అనపటి.రాము, మునికుమార్,ముద్దుసార్,వెంకటేశ్వరమ్మ,అరుణ, భగవంత్ గౌడ్,వెంకటేష్ సాగర్,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
### అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం

**హైదరాబాద్:**డిసెంబర్ 8 9 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయించారు. స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. ఎవరెవరు ఏ ఏ రాష్ట్రాలకు వెళ్లాలో సీఎం నిర్ణయించారు. ఈ నెల 4 వ తేదీన మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన లేఖలు అందిస్తారు. జార?ండ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జమ్మూ కాశ్మీర్ గుజరాత్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్ హర్యానా దామోదర్ రాజనర్సింహా , ఆంధ్రప్రదేశ్, కేరళ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్ణాటక తమిళనాడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉత్తర ప్రదేశ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజస్థాన్ పొన్నం ప్రభాకర్, చత్తీస్ గడ్ కొండ సురేఖ , వెస్ట్ బెంగాల్ సీతక్క , మధ్యప్రదేశ్ తుమ్మల నాగేశ్వరరావు , అస్సాం జూపల్లి కృష్ణా రావు, బీహార్ వివేక్ వెంకటస్వామి , ఒడిస్సా వాకిటి శ్రీహరి , హిమాచల్ ప్రదేశ్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మొహమ్మద్ అజారుద్దీన్ మహారాష్ట్ర , ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులను ఎంపీ లు ఆహ్వానం అందిస్తారు.

## ఆర్ధరాత్రి టిప్పర్ బీభత్సం..

**హైదరాబాద్:**మలక్పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముసరాంబాగ్ క్రాస్ రోడ్డు టవర్ వద్ద) మంగళవారం ఆర్ధ రాత్రి భయానక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిగ్నల్ పడడంతో ఆగి ఉన్న లారిని, అస్మాన్ఘడ్ గడ్డ పై నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ అదుపుతప్పి డివైడర్ ను దాటి ఢీకొంది. టిప్పర్ డ్రైవర్ వాహనం వదిలి పరారైనట్లుగా సమాచారం. ఈ ఘటనలో టిప్పర్...లారీ, మధిర వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఒక కార్ ను ఢీ కొనడం తో నాలుగు వాహనాలు ధ్వంసం కావడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు.అదృష్టవశాత్తూ రాత్రి సమయం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సమయంలో హైదరాబాద్ నుండి వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వ, ప్రైవేట్ టూరిస్ట్ బస్సులు బయలుదేరుతుండడంతో, ప్రమాద స్థలంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు క్షణాల్లో అక్కడికి చేరుకుని ట్రాఫిక్ను పునరుద్ధరించారు.టిప్పర్ బ్రేక్ ఫెయిల్ అయ్యాయా? లేక డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? అనే కోణాల్లో మలక్పేట్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

# మాట నెగ్గించుకున్న
# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నల్గొండ, డిసెంబర్ 2:**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతి వంటి సూచనలు చేశారు. తాజాగా మద్యం దుకాణాలు గెలుచుకున్న షాపు యజమానులు.. ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాట నెగ్గిందని చర్చించుకుంటున్నారు. అన్ని చోట్లా ఇలానే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఈక్రమంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై



అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులుమునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓనర్స్కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకాలు జరపాలని.. అలానే పర్మిట్రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే.అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టీచర్లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్

**హైదరాబాద్, డిసెంబర్ 3:**ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరుపై విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలుతో పాటు, నెల రోజుల పాటు సెలవు లేకుండా గైర్హాజరైన వారిని శాశ్వతంగా తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాని వారిపైనా చర్యలు తీసుకోనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఇష్టానుసారంగా సెలవులు పెట్టడంపై పాఠశాల విద్యాశాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల హాజరు, అనధికారిక గైర్హాజరు వివరాలపై విద్యాశాఖ దృష్టి సారించింది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ సోమవారం డీఈవోలతో ఆన్లైన్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ఉపాధ్యాయుడు అధికారికంగా సెలవు పత్రం ఇవ్వకుండా, చెప్పా పెట్టకుండా నెల రోజులపాటు విధులకు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి అని డీఈవోలకు సూచించారు.వాస్తవానికి ఒక్క రోజు అనధికార గైర్హాజరుపైనా చర్యలు తీసుకోవచ్చు. అయినప్పటికీ ఉపాధ్యాయులు అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సాకులు చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉన్నందున.. నెల రోజుల గడువు తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపి తొలగించాలని నిర్ణయించారు. తొలగింపు వివరాలను గెజిట్లో కూడా ప్రచురించాలని ఆదేశించారు. గత ఆగస్టు నుంచి అమలులో ఉన్న విధానం ద్వారా టీచర్లు పాఠశాలకు వచ్చిన, వెళ్లిపోయిన సమయం కచ్చితంగా నమోదవుతోంది. ఇప్పటివరకు కేవలం హాజరు అయ్యారా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టగా.. ఇకనుంచి ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులపైనా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అమలుతో కొంత ఆలస్యంగా వస్తా.., ముందుగా వెళ్తా.. అని అడిగే మొహమాటాలు హెచ్ఎంలకు తప్పాయని, భవిష్యత్తులో సమయపాలనపై మరింత పకడ్బందీగా చర్యలు ఉంటాయనే భావన ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని గెజిటెడ్ హెచ్ఎంలు చెబుతున్నారు.దీర్ఘకాలిక సెలవులు తీసుకొని, వాటిని పొడిగించుకోకుండా ఒకటి, రెండేళ్ల పాటు విధులకు హాజరు కాని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఎక్కువగా విదేశాల్లోని తమ పిల్లలు లేదా భాగస్వాముల వద్దకు వెళ్లేందుకే ఈ సెలవులు తీసుకుంటున్నారు. అలాంటి వారిని గత రెండేళ్లలో సుమారు 50 మందిని విద్యాశాఖ ఉద్యోగం



నుంచి తొలగించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని దాదాపు 24 వేల పాఠశాలల్లో 1.15 లక్షల మంది టీచర్లు పనిచేస్తుండగా.. వీరిలో 6,100 మంది డిప్యుటేషన్లపై ఇతర విభాగాల్లో ఉన్నారు. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న మిగిలిన ఉపాధ్యాయులను కూడా గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు డీఈవోలను ఆదేశించారు. ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, హాజరు మెరుగుపడుతుందని విద్యాశాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# కాకతీయ మెగా
# టెక్స్టైల్స్ పార్క్ కు కేంద్రం నిధులు

**వరంగల్, డిసెంబర్ 2:**వరంగల్ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగా.. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం నిధులను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే రూ.30 కోట్లు రాష్ట్రానికి అందజేయగా.. త్వరలో మరో రూ.30 కోట్లు ఇస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ.1,700 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్న ఈ పార్కులో.. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1,100 కోట్లు పెట్టుబడి పెట్టి 12 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఈ మెగా టెక్స్టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న వరంగల్ జిల్లా రూపురేఖలను మార్చే శుభవార్త ఇది. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఒకటైన ఈ మెగా టెక్స్టైల్ పార్కు పనులు వేగవంతం కావడంపై ఓరుగల్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ పీఎం–మిత్ర పథకం కింద ఎంపికైన దేశంలోని 7 మెగా టెక్స్టైల్ పార్కుల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఒకటి. ఈ ప్రాజెక్టు పురోగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ. 200 కోట్ల వ్యయంతో ఈ మెగా టెక్స్టైల్ పార్కు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తొలి విడతగా రూ. 30 కోట్లు అందజేయగా.. త్వరలోనే మరో రూ. 30 కోట్లు కేటాయిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం శాయంపేట, సంగెం మండలం చింతపల్లి గ్రామాలలో సుమారు 2 వేల నుండి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.భూసేకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పార్కు ద్వారా మొత్తం రూ. 1,700



కోట్ల పెట్టుబడులు వస్తాయని.. తద్వారా 12,500 మందికి పైగా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు ఉపాధి లభిస్తుందని అంచనా. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విజయం సాధించింది. ఎవర్ టాప్ టెక్స్ అనే దక్షిణ కొరియా కంపెనీ ఈ పార్కులో ఏకంగా రూ. 1,100 కోట్ల మేర భారీ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది.ఈ పెట్టుబడితో 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాజెక్టు కావడంతో... దీని నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ పర్యవేక్షిస్తుంది. ఈ పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులను (రోడ్లు, విద్యుత్, నీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు) కల్పిస్తున్నారు.యంగ్ వన్ కార్పొరేషన్ కంపెనీ ఇప్పటికే ఈ పార్కులో తన వాణిజ్య ఉత్పత్తిని (2025 అక్టోబర్ నుండి) ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వరంగల్ ఆర్థిక దశను పూర్తిగా మార్చనుంది.

## మందుల నిల్వలకు అవస్థలు..



**పీహెచ్?సీల్లో సౌకర్యాలు నిల్..**
**- ఆరోగ్య కేంద్రాల్లో సరైన స్టోరేజీ లేక సమస్యలు**

హైదరాబాద్ సిటీ: గ్రేటర్ హైదరాబాద్ లోని కొన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మందుల నిల్వకు సరైన స్టోరేజీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మందుల నిల్వ చాలా ముఖ్యం. లేకపోతే వాటి విలువను కోల్పోయే ముప్పు ఉంటుంది. జబ్బులపై మందుల పనిచేయాలంటే సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయాల్సిన అవసరముంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 125 వరకు యూపీహెచ్సీ, పీహెచ్సీలున్నాయి. ఇందులో సగానికిపైగా ఆరోగ్య కేంద్రాల్లో డ్రగ్ స్టోరేజీలు లేవు. దీంతో మందులను అల్మారా, సెల్ఫ్, డబ్బాల్లో మందులను నిల్వ ఉంచుతున్నారు. యూపీహెచ్సీ, పీహెచ్సీలలో సాధారణ మందులే కాకుండా పిల్లలకు ఇచ్చే వ్యాక్సినేషన్లు, గర్భిణులకు ఇచ్చే ఇంజెక్షన్లు ఉంటాయి. పిల్లలకు దగ్గు, జలుబు, జ్వరం, ఇతర సమస్యలకు నిల్వ చేయలేని పరిస్థితి. ఆరోగ్య కేంద్రాల్లో చాలా చోట్ల ఏసీ సదుపాయం లేదు. నిబంధనల ప్రకారం తగిన ఉష్ణోగ్రతలో మందులను ఉంచడం లేదు. ఇలా సరైన స్థలంలో మందులను నిల్వ చేయకపోతే వాటి ప్రాపర్టీస్ కోల్పోతాయని నిపుణులు చెబుతున్నారు. సరైన నిల్వ లేని మందుల ఇవ్వడం వల్ల జబ్బు నయం అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో అత్యంత ముఖ్యమైన డ్రగ్ స్టోరేజీని ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపాల్సిన అవసరముందంటున్నారు.

# భూదార్ కార్డులపై కీలక నిర్ణయం...

**హైదరాబాద్, డిసెంబరు3 :** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు.

**ధరణిని బంగాళాఖాతంలో వేశాం: మంత్రి పొంగులేటి**

రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు.3490మంది సర్వేయర్లకు లైసెన్స్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాటు చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు.

# కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ ఆధ్వర్యములో
# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**సింగరేణి డిసెంబర్ 3( స్కై న్యూస్):**కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ నందు బుధవారం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని ఉదయం 11.00 గంటలకు కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ సంయుక్తముగా దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గౌరవ అతిధిగా కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ శ్రీమతి జి.మధుర వాణి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ మన సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో భాగముగా మనం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలు సంయుక్తముగా ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని, సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ఈ వేడుకలకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కేటాయిస్తున్నది అని తెలిపారు.సురక్షితమైన సమగ్రమైన సమాజం లో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం అనే నినాధం తో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నాం అని, వారి హక్కుల గురించి సమాజం లో వారిని కూడా భాగస్వామ్యం చేయటమే





ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ది కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు.మంచిగా ఉన్న పిల్లలనే చూడటం కష్టం గా ఉన్న ఈ రోజులలో దివ్యాంగులైన పిల్లల కొరకు చాలా ఓపికగా సేవా దృక్పధం తో పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ స్కూల్ నిర్వహకులను గౌతమి దివ్యాంగుల స్కూల్ వారిని అభినందించారు.అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ శ్రీమతి మధుర వాణి షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ అసిస్టెంట్బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం పర్సనల్ జివి మోహన్ రావు, డిజిఎం పర్సనల్ బి.శివ కేశవ రావు, డివై. పిఎం లు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ %డ% డంబ్ ప్రిన్సిపల్ శ్రీమతి డాఎం క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కొ-ఆర్డినేటర్ సిహెచ్. సాగర్,సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 5న డీసీసీ అధ్యక్షుడు
# సంజీవ్ ముదిరాజ్ బాధ్యతల స్వీకరణ

**టిపిసిసి అధికారప్రతినిధి జహీర్ అక్తర్**

**మహబూబ్ నగర్, డిసెంబర్ 3(స్కైన్యూస్):**ఏఐసీసీ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల నియామకం చేపట్టినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్ల నుంచి క్రమశిక్షణ, నిబద్ధతగా ఉన్న బీసీ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 14 మంది బీసీలను డీసీసీ అధ్యక్షులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన నూతన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆయన నుంచి ఇంటి భారీ ఎత్తున ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని, అనంతరం 11



గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు. వాకిటి శ్రీహరితోపాటు ఎమ్మెల్యేలు, పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతురావు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మాట్లాడుతూ సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నేతృత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్. డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే జి ఎం ఆర్ సమక్షంలో భారీ చేరికలు....

**దేవరకద్ర, కొత్తకోట డిసెంబర్ 3 (స్కై న్యూస్):** కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు జయన్న, శ్రీరామ్, తిరుపతయ్య, బిసన్న, నరసింహ, కృష్ణయ్య, మునేష్, నాగరాజు, శ్రీనివాసులు, రాము, నాగరాజు మరియు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అమడబాకుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గౌనికాడి పద్మమ్మ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జాతీయ ఏకీకరణ శిబిరంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థి కాట్రావత్ గణేష్ విశిష్ట ప్రతిభ

గుజరాత్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22వ తేదీ నుండి వారంరోజులపాటు నిర్వహించిన లిజాతీయ ఏకీకరణ శిబిరం ( నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్)లిలో తెలంగాణ రాష్ట్రం నుండి పది వేరే వేరే యూనివర్సిటీ నుంచి చెందిన వలంటీర్లు పాల్గొన్నారు. ఈ జాతీయస్థాయి కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (నల్లగొండ) ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం, ఎం.ఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థి కాట్రావత్ గణేష్ విశేష ప్రతిభను ప్రదర్శించడం విశేషం.తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా ఎంపికైన గణేష్, శిబిరంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తన కళా సమర్థత, నాయకత్వ నైపుణ్యాలను అందరికీ చాటుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సాంప్రదాయమైన డప్పు దరువు, బతుకమ్మ, బోనాలు, ప్రత్యేకంగా పోతరాజు విన్యాసాలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కోఆర్డినేటర్లు, అధికారులు అందరి ప్రశంసలను అందుకున్నాయి. శిబిరంలో సాంస్కృతిక ప్రతిభకు తోడు, సమూహ కార్యక్రమాలు, గ్రూప్ డిస్కషన్లు, నాయకత్వ శిక్షణ కార్యక్రమాల్లో కూడా గణేష్ చురుకైన పాల్గొనడం ద్వారా జాతీయ ఏకీకరణ పట్ల తన అవగాహన, ఆసక్తిని ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల వలంటీర్లతో కలిసి పనిచేసి,



సంస్కృతి-సంప్రదాయాలను పంచుకోవడం ద్వారా ఐక్యత, సౌభ్రాతృత్వం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. గణేష్ ఎంపికకు కళాశాల ప్రిన్సిపల్ అరుణ ప్రియా మేడం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ సార్ కీలక పాత్ర పోషించారు. శిబిరం మొత్తం వ్యవధిలో గణేష్ ప్రదర్శించిన క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావం పట్ల రీజినల్ డైరెక్టర్ ఎం. రామకృష్ణ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. శిబిరం ముగింపు సందర్భంగా, ఎన్ఐసీ కోఆర్డినేటర్ జాగృతి సురేరా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ నిరంజన్ పటేల్ లు పాల్గొని, గణేశ్‌తో సహ పాల్గొన్న వలంటీర్లకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమం తర్వాత మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, కళాశాల అధ్యాపక బృందం గణేష్ సాధనపై హర్షం వ్యక్తం చేశారు. జాతీయ ఏకీకరణ భావనను ప్రతిబింబించే ఈ శిబిరంలో గణేష్ ప్రతిభ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన వలంటీర్లను ఆకట్టుకోవడం విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచింది. ఆయన ఈ విజయాన్ని భవిష్యత్తులో మరిన్ని జాతీయస్థాయి కార్యక్రమాల్లో కొనసాగిస్తారనే నమ్మకాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే ఆల సమక్షంలో చేరికలు

**దేవరకద్ర భూత్పూర్ డిసెంబర్ 3 (స్కై న్యూస్):** భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కి చెందిన అనిల్ రెడ్డి,గొడుగు శ్రీను,బోయ చెన్నయ్య మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు సమిష్టిగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి.గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు.అన్నసాగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ఆల శ్రీకాంత్ రెడ్డి గారిని గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు ఏకాభిప్రాయంతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రకటించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి

డిసెంబర్ 7 నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై స్పందించి సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు ముఖ్యమంత్రి కి లెటర్ ద్వారా విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జనరల్ సెక్రటరీ నరేంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు ఆరు నెలల జీతాలు అర్ధాకలి బ్రతుకులుగా మారిపోయినాయి కాబట్టి అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా ఆర్డర్ చేసే విషయంలోనూ పార్ట్ టైం అధ్యాపకులకు ప్రతి పీరియడ్ కి ఇస్తున్న రెమ్యూనరేషన్ ని 1500 రూపాయలకు పెంచే విషయంలో ముఖ్యమంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా సానుకూలమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేసినారు. అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ తిరుపతిరావు శేషు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 713 మంది పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా




ఆర్డర్ చేసినా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా నెలకి 50వేల రూపాయల వేతనం ఇచ్చినా సంవత్సరానికి ప్రభుత్వంపై కేవలం 6 నుండి 9 కోట్ల రూపాయల అదనపు భారం మాత్రమే పడుతుంది కాబట్టి అధ్యాపకుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలమైన నిర్ణయం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజ్ నాయక్, పైండ్ల కిరణ్, వెన్నంపల్లి విజయకుమార్, తాళ్లపల్లి సంజీవ్, బూర శ్రీధర్, సదానందం, నివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి

**మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**





**నారాయణపేట డిసెంబర్ 3 (స్కైన్యూస్)** రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు. బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే ఎస్ జి ఎఫ్, రాష్ట్రస్థాయి క్రీడలకు తరలి వెళ్ళారు. అంతకు ముందు అండర్ - 14 క్రికెటర్లు మక్తల్ లోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... మీకు అవసరమైన సదుపాయాలు అన్ని నేను కల్పిస్తానని రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరచాలని తెలిపారు. క్రికెటర్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, క్రీడా దుస్తువుల దాత లక్ష్మీనారాయణ, టీం మేనేజర్ విష్ణువర్ధన్, కోచ్ వలియోద్దీన్ పాల్గొన్నారు.

## మీడియా సెంటర్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట డిసెంబర్ 3 (స్కైన్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని ఆరా తీశారు.



## యువత మేలుకో స్థానిక ప్రజాస్వామ్యం ఏలుకో...

యువత మేలుకో రాజ్యాని ఏలుకో!
రాబందుల పాలనలో రాజకీయం బందీ అయింది!
రాజకీయ రాబందులు రాజీపడక ఉన్నారు!
రాజకీయ రాబందుల రాజ్యంలో రానిపోని ఇబ్బందులు ఎన్నో !
యువత రాజకీయాలకు వచ్చి రాజ్యం రాత మార్చండి!
పోటీ పడితే తెలుస్తుంది గెలుపు ఓటములు!
చదువుకున్న యువతేమో సర్కారు కొలువులకు చూస్తున్నాం!
చదువురాని వాడేమో రాజకీయ కొలువులు చూస్తున్నారు!
అక్షరాజ్ఞానం లేనోడు అందలమెకుతుండు!
చదువుకున్న యువతేమో చప్పుడూ ఉన్నారు!
రాజ్యాన్ని ఏలేటైనా అంత ఈజీ కాదు అంటారు!
విద్యా అర్హతలు ఉన్న మీరే ప్రజాస్వామ్య పరిరక్షకులు!
ఓటు హక్కు అనేది వజ్రాయుధం మాదిరి!
సక్రమంగా వినియోగిస్తే అధికారం మీదే!
రాజకీయ ప్రజాస్వామ్యం రాజ్యమేలుతుంది!
ప్రజా ప్రజాస్వామ్యం పక్కదారి పడుతుంది!
యువత 90% ప్రతినిధులు మీరే కావాలి!
బావి పాలకులు మీరే యువత!
దోపిడి రాజకీయాలను తరిమివేయండి!
డబ్బు లేని రాజకీయాలను తీసుకొని రండి!
డబ్బు లేని రాజకీయాలే ప్రతి వ్యక్తిని రాజకీయ పాలకుడు చేస్తుంది!
కదలండి యువత కలిసి సాధించండి నవ సమాజాన్ని!
భవిష్యత్తు రాజకీయాలు దిక్సూచి మీరే!
భవిష్యత్తు రాజకీయాలు మార్చేది మీరే యువతవ
ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి ప్రతీక మీరే!
పాత రాజకీయాన్ని పాతర పెట్టండి!
కొత్త రాజకీయాన్ని నీరు పోయండి!
ఉప్పొంగే ప్రభావం మీరే!
కత్తి కంటే కలం గొప్ప ది!
బుల్లెట్ కంటే బ్యాలెట్ మిన్న!
బ్యాలెట్ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గుర్తు!



**కొండ కృష్ణ**
**9676273325**

## జాతీయ రహదారిపై వరద నీరు

**భారీగా ట్రాఫిక్ ఇక్కట్లు**

**నిదానంగా కదులుతున్న వాహనాలు**

**నెల్లూరు:**చెన్నై నుంచి కలకత్తా జాతీయ రహదారి పై నెల్లూరు జిల్లా కాకుటూరు వద్ద నుండి వెంకటాచలం వరకు నాలుగు వరసల జాతీయ రహదారిలో తూర్పు వైపు జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దాంతో వాహనాలను పడమటి వైపు వున్న రహదారి పై ఒకే వరుసలో దారి మళ్ళించారు, దీంతో నెల్లూరు వైపు నుండి చెన్నై వైపు వెళ్లే మార్గం మొత్తం ట్రాఫిక్ తో నిండిపోయింది, ఇదే సమయంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద నుండి నెల్లూరు వైపు వచ్చే మార్గంలో సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి, విక్రమ సింహపురి యూనివర్సిటీ దాటాక ఈనాడు ఆఫీస్ సమీపం లో పడమటి వైపు జాతీయ రహదారిపై సుమారు మూడు అడుగులకు పైగా నీరు చేరింది. దీంతో వాహనాలు తూర్పు వైపు డైవర్షన్ చేశారు. కానీ ఇక్కడ వాహన దారులకు సరైన సమాచారం చెప్పే వారు లేక పోవడం తో జాతీయ రహదారిపై నీరు లోతు తెలియక ముందుకు రావడం తో చిన్న కార్లు బైక్ లు, ఆటో వాళ్ళు కు వాహనాలు లోకి నీరు వెళ్ళి వాహనాలు పాడవడం తో పాటు ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది,దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి,ఈ వరద ప్రభావం తో జాతీయ రహదారిపై వాహనాలు నిదానంగా కదులుతున్నాయి,కిలోమీటర్లు మేర వాహనాలు నిలిచిపోతూ నిదానంగా కదులుతున్నాయి,భారీ వర్షం ఆగకుండా కురుస్తుండడంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

## తుల్జా భవాని అమ్మవారి ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



చిన్న చింతకుంట డిసెంబర్ 3 (స్కై న్యూస్) చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల తండా లో బుధవారం తుల్జా భవాని అమ్మవారి ఉత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తాండవాసులు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని, హైకోర్టు అడ్వకేట్ మందడి సరోజ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారుపండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా ధనము విశ్వవర్ధనమై వర్ధిల్లాలి

**శ్రీ సరస్వతీ శిశు మందిర్ కొత్తగూడెం కు లక్ష రూపాయలు అందజేసిన ఖమ్మం విభాగ్ అధ్యక్షులు దేవకీ వాసుదేవ రావు**

**మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు**





కొత్తగూడెం డిసెంబర్ 3 (స్కై న్యూస్ ):శ్రీ సరస్వతి విద్యాపీఠం ఖమ్మం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు శ్రీ సరస్వతి శిశు మందిర్ కొత్తగూడెం పాఠశాల అభివృద్ధి పనులకు గాను బుధవారం లక్ష రూపాయలు అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించుటలో శిశు మందిరాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యాసంస్థలు, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉన్న విద్యార్థుల భవిష్యత్తుకి పాఠశాల వారిగా గుర్తించి స్కాలర్షిప్ ప్రకటించే దిశగా సంఘసంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించే దిశగా పాఠశాల ఆచార్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు మాతృభాషలో విద్యార్థి మాట్లాడేటట్టుగా ,హిందీ ఇంగ్లీష్ భాషలో పరిజ్ఞానం వచ్చే విధంగా ఆచార్యులు ప్రాథమిక తరగతుల స్థాయి నుండి కృషి చేయాలని ఆయన ఆచార్యులకు సూచించారు. విద్యార్థులకు విద్యాధనం విశ్వ వర్ధనమై వర్ధిల్లాలని, ఆ దిశగా ఆచార్యులు కృషి చేయాలని ఆయన ఆచార్యులకు సూచించారు ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిణి కమిటీ ,పాఠశాల ప్రధానాచార్యులు ప్రశాంత్ , ఆచార్యులు, అభినందనలు తెలియజేశారు

## సమాచారం లీక్ చేస్తున్న వాళ్లు..వారేనా

హైదరాబాద్, డిసెంబర్ 3: తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లోని ఔటర్ లోపల పరిశ్రమల భూములను మల్టీ-యూస్ జోన్లుగా మార్చే 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ (%ఎఖఙా%)'పై తీసుకున్న నిర్ణయం ముందే బయటకు లీక్ అవడాన్ని సీరియస్ గా తీసుకుంది. జీవో %+ఎ%-27 విడుదలకు ముందే విపక్షాలకు సమాచారం అందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అంతర్గతంగా ఏమి జరిగిందో తేల్చేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల శాఖలో పాలసీ తయారీ దశలోనే లీక్ జరగడంపై ఉన్నతాధికారులు శాఖాపరమైన విచారణకు ఆదేశించారు%ఎఖఙా% పాలసీకి సంబంధించిన ఫోటోషాప్ స్లైడ్స్ బయటకు లీక్ అయినట్టు గుర్తించారు. ఇవి పాలసీ డ్రాఫ్ట్ లేదా క్యాబినెట్ నోట్ల నుంచి తీసుకున్నవిగా తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్లో ప్రెస్మీట్ నిర్వహించి, %ఎఖఙా% పాలసీని రూ.5 లక్షల కోట్ల భూమి మోసం గా ఆరోపించారు. అప్పటికి ప్రభుత్వం జీవో జారీ చేయలేదు. జీవో విడుదలకు ముందే పాలసీ వివరాలు బయటపడ్డాయి. కేటీఆర్ ఈ లీక్ సమాచారంతోనే ప్రెస్మీట్లో ప్రభుత్వంపై దాడి చేశారు. తర్వాత ప్రభుత్వం %+ఎ%-27 విడుదల చేసింది. ఈ ఆర్డర్ ఔటర్ రింగ్ రోడ్ ( లోపల 22 పరిశ్రమల పార్కుల్లో 9,292 ఎకరాల భూములను కమర్షియల్, రెసిడెన్షియల్ ఉపయోగాలకు మార్చే వివరాలు ఉన్నాయి.ఈ టైమ్లైన్ ప్రకారం, పాలసీ తయారీ దశలో సమాచారం లీక్ అయినట్టు స్పష్టమవుతోంది. ప్రభుత్వం ఈ లీక్ను తీవ్రంగా తీసుకుని, ముఖ్యమంత్రి కార్యాలయం (%ఙమీ%) , చీఫ్ సెక్రటరీ ఆఫీస్లు కోవర్టులను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నాయి. పరిశ్రమల శాఖలో పాలసీ తయారీ సమయంలో లీక్ చేసినవారిని తేల్చేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో మిడ్-లెవెల్ అధికారులు, మంత్రుల ఆఫీసుల సిబ్బంది, సీనియర్ అధికారుల చాంబర్లు అన్నింటిపై నిఘా పెట్టి విచారణ జరిపారు.ప్రభుత్వానికి సంబంధించిన అత్యంత కీలక సమాచారం ఇలా బయటకు వెళ్తున్నట్టు తెలికగా తీసుకుంటే ఇక ప్రతి నిర్ణయమూ అలా చేరిపోతుందని ప్రభుత్వం భావించింది. అంతర్గతంగా ఏం జరిగిందో దానిపై విజిలెన్స్ విచారణ పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. మంగళవారం సిఎస్ రామకృష్ణారావు కు విజిలెన్స్ రిపోర్ట్ అందడంతో.. చర్యలు తీసుకోనున్నారు. లీక్ కు కారణం ఎవరు అనేది, అసలు ఏం జరిగింది అనే దానిపై విజిలెన్స్ పూర్తి రిపోర్టు అందించింది. ప్రభుత్వ పెద్దలు ఇలా ఎంత కాలం నుంచి సమాచారాన్ని విపక్షాలకు పంపిస్తున్నారు.. ఇతర శాఖల్లో ఎంత మంది ఉన్నారో మొత్తం ఆరా తీస్తోంది. ప్రస్తుతం నివేదిక సీఎం టేబుల్ పై ఉన్నట్లుగా తెలుస్తోంది.

## రాజధానిలో బ్యూటిఫికేషన్పై ఫోకస్

విజయవాడ, డిసెంబర్ 3:ఏపీ ప్రభుత్వం రాజధాని అమరావతి సమగ్ర అభివృద్ధిపై ఫోకస్ చేసింది. ఇదివరకే రెండో విడతలో రైతుల నుంచి 16 వేలకు ఎకరాలకు పైగా భూముల సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ మరుసటి రోజే రాజధాని కోసం మూడో విడత ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ)పై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాజధాని కోసం మూడో విడత భూ సేకరణ ఉంటుందని ఏపీ మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ తెలిపారు. రెండో విడతలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మూడో విడత భూ సమీకరణ అంశంపై త్వరలో క్లారిటీ ఇస్తామన్నారు. మూడో విడత భూ సేకరణకు సంబంధించిన తుది నిర్ణయం త్వరలోనే వెల్లడించే అవకాశం ఉంది. తొలి విడతలో రైతుల నుంచి 34 వేల ఎకరాలు సేకరించగా, ప్రభుత్వ భూములు దాదాపు 16 వేల ఎకరాలు సీఆర్డీఏకు అప్పగించింది.అమరావతి రాజధాని నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ వెల్లడించారు. రాజధాని అమరావతి సిటీ మొత్తం 227 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందని, ఇందులో 30 శాతం ప్రాంతం గ్రీన్ అండ్ బ్లూ ఏరియాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ల్యాండ్ పూలింగ్ స్కీమ్లో భాగంగా ఏర్పాటు చేసిన రోడ్ల వెంట బ్యూటిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఆయా సీజన్లలో లభించే పూల రకాలను ఉపయోగించి బ్యూటిఫికేషన్ పనులు చేపడతామని వివరించారు. అదే విధంగా, 22 రోడ్లలో ఇరువైపులా ఉన్న బఫర్ జోన్లలో గ్రీనరీని అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయి.190 ఎకరాల్లో శాఖమూరు పార్క్ సిద్ధమవుతోందని, అలాగే 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కును ఏర్పాటు చేసే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీంతో పాటు, కృష్ణాయపాలెం మరియు నీరుకొండ వద్ద ఉన్న రిజర్వాయర్ల బ్యూటిఫికేషన్ పనులు కూడా జరుగుతున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.శాఖమూరు పార్కులో అమ్యూజ్మెంట్ పార్కును సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, పిల్లల కోసం స్నో వరల్డ్, అడ్వెంచర్ పార్క్ వంటి విభాగాలు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, ఈ పార్కులో 50 ఎకరాల్లో రిజర్వాయర్ను ఏర్పాటు చేస్తున్నారు. మరో ముఖ్య ఆకర్షణగా, 20 ఎకరాల విస్తీర్ణంలో దశావతార ఫ్లవర్ గార్డెన్ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

# రేవంత్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు



హైదరాబాద్, డిసెంబర్ 3:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నా సీఎం టూర్ షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి మేము అభ్యంతరం చెబుతున్నాము.. అర్బన్ ఏరియాల్లో ప్రజాధనంతో మీటింగ్ పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో సీఎం ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ టూర్ మీద ఆంక్షలు పెట్టాలి. లేదంటే నిలిపివేయాలని మొదటి రోజే మేము డిమాండ్ చేశామని.. ఎన్నికల కమిషన్ కు లేఖ కూడా రాశామన్నారు. ఆ సందర్భంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిస్తామని ఈసీ అధికారులు మాకు చెప్పారు. కానీ సీఎం మాట్లాడిన మాటలు కచ్చితంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే విధంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల కాపీలను మేము ఈసీకి అందజేశామని.. గతంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో రాష్ట్రం మొత్తం ఎలక్షన్ కోడ్ ఉండేదన్నారు. కానీ ఆ తర్వాత మున్సిపాలిటీ పరిధిలో కోడ్ లేకుండా మినహాయింపు తెచ్చారని ఈ లూప్ హోల్స్ అడ్వంటేజ్ గా చేసుకొని సీఎం ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ధనంతో నిన్న స్కూల్ పిల్లలను నింపి మీటింగ్ పెట్టారు.రాష్ట్రంలో ఫెయిర్ అండ్ ఫ్రీ గా ఎన్నికలు జరగాలంటే వెంటనే సీఎం టూర్ ని నిలిపివేయాల్సిందేనన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతామని కవిత ప్రకటించారు. అదే విధంగా చాలా ఏరియాల్లో యాక్షన్ నిర్వహిస్తూ సర్పంచ్ పదవిని సొంతం చేసుకుంటున్నారు. ఇది ఏమాత్రం సరికాదు. గద్వాల్ లో కొన్ని ఊర్లలో ఆగడాలను కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. నల్గొండలో బీసీ బిడ్డను నిర్బంధించి గెలవాలని చేసిన ప్రయత్నాన్ని కూడా చెప్పామన్నారు. సీఎం మాత్రం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పుడు మేము ఇచ్చిన ప్రూఫ్ తో కచ్చితంగా ఈసీ అధికారులు చర్య తీసుకోవాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే సరే. కానీ ప్రజాధనంతో ఇలా చేయటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ రాజకీయ పార్టీలు ఎలా ఉల్లంఘిస్తాయన్న దానిపై నేను చాలా స్టడీ చేశాను.. ఈ అంశాన్ని మిగతా ప్రతిపక్షాలు కూడా సీరియస్ గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓ పక్క ఓటు చోరీ గురించి కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవటం లేదని రాహుల్ గాంధీ గారు అంటారు. కానీ ఇక్కడ కూడా సీఎం కోడ్ ఉల్లంఘన చేస్తున్నారు. దాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవాలని స్పష్టం చేశారు. మేము ఇచ్చిన ఫిర్యాదు పై రేపు కూడా స్పందించకపోతే మళ్లీ, మళ్లీ రిప్రజెంటేషన్ ఇస్తామని.. అదే విధంగా మీడియా ద్వారా ప్రజలకు ఈ అంశాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తూనే ఉంటామని ప్రకటించారు.

## ప్రైవేటు ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్ల వైద్య సిబ్బంది

**ఐ హెచ్ ఐ పీ పోర్టల్ వినియోగంపై శిక్షణ**





కొత్తగూడెం డిసెంబర్ 3( స్కై న్యూస్):జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఐ డీ ఓ సి సమావేశ మందిరంలో ప్రైవేటు ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్ల వైద్య సిబ్బందికి ఐ హెచ్ ఐ పీ పోర్టల్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఐ హెచ్ ఐ పి పోర్టల్లో సింద్రామిక్ సర్వైలెన్స్కు సంబంధించిన 22 సిండ్రోములు 33 వ్యాధుల వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.సంబంధిత అన్ని ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ఈ మార్గదర్శకాలను అప్పుడు అమలు చేయాలని ఆదేశించారు.అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ , పీసీపీఎండీ ఆక్ట్ , ఎంటీపీ యాక్ట్ అమలు విధానాలపై కూడా పూర్తి వివరాలు తెలియజేశారు. జిల్లాలో సిజేరియన్ శస్త్రచికిత్సల శాతం తగ్గించే చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం %ఉ% హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్%-%ఐడీఎస్ప డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఇమ్మాన్యుయేల్, డీడీఎం %-%ఐడీఎస్పీ శ్రీను, ఏ ఎం ఓ కుమారస్వామి,వివిధ ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

**దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు.**

**వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత మన అందరిది.**

**ప్రతి నెలా చివరి శనివారం దివ్యాంగులకు ప్రజావాణి తరహా కార్యక్రమం.**

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**







నారాయణపేట డిసెంబర్ 3 (స్కైన్యూస్) దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్లడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం" అనే నేపథ్యం" తో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ( స్కిల్ డెవలప్మెంట్ ) లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/ జిల్లా సంక్షేమ అధికారి సంచిత్ గంగ్వర్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని రంగాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతినెలా చివరి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి తరహాలో దివ్యాంగుల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందని, దివ్యాంగులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలు తెలిపితే అక్కడే ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, ప్రతీ శాఖలో ఉండే పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. దివ్యాంగులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయని, కానీ వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న యూడీఐడీ కార్డులకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు నుంచి అందరం ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయనీ వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని సూచించారు. జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ..... అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. దివ్యాంగులు దైవంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్య%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.డి ఆర్ డి ఓ మొగులప్ప మాట్లాడుతూ.. దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. డి ఆర్ డి ఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అనంతరం ఇటీవల జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీద మెడల్స్, బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సిడిపిఓ జయ, డి ఆర్ డి ఏ, డిపిఎం, ఏ పి డి లు, ఎఫ్ ఆర్ వో సాయి, డీసీపీఓ కరిష్మా, టి డబ్ల్యు ఓ సిబ్బంది భారతి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, నాయకులు అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెరుగుతున్న సబ్ స్కటఫ్ కేసులు

**విజయవాడ, డిసెంబర్ 3:** చలికాలంలో జ్వరాలు రావడం సహజమే. అయితే ఈ మధ్యకాలంలో వస్తోన్న జ్వరం కాస్త డేంజర్గా మారింది. నార్మల్ ఫీవర్ అని నిర్లక్ష్యం చేస్తే.. ప్రాణాలపైనే ప్రభావం చూపిస్తుంది. దానినే స్క్రబ్ టైఫస్ అంటున్నారు వైద్యులు. ఈ మధ్యకాలంలో ఈ తరహా కేసులు పెరుగడంతో ప్రజల్లో ఆందోళన పెరిగింది. గతంలో అన్యప్రాంతాలకే పరిమితమైన ఈ వ్యాధి.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బాగా వ్యాప్తి చెందుతోంది. ముఖ్యంగా ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. అసలు ఇది ఎందుకు వస్తుంది? లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటో చూసేద్దాం.స్క్రబ్ టైఫస్ అనేది %ాతీఅవత్ఖు ంబ్ంబస్త్రుఎబంష్ట్రఱ% అనే బ్యాక్టీరియా వల్ల కలిగే రాకెట్టియల్ ఇన్ఫెక్షన్. అయితే ఈ బ్యాక్టీరియా మనిషికి నేరుగా సోకదు. చిగ్గర్ అనే సూక్ష్మ పురుగు కుట్టడం వల్ల వస్తుంది. వీటి పరిమాణం చాలా చిన్నగా ఉంటుంది. కళ్లకు కూడా కనిపించవు. అందుకే వీటి వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. పొలాలు, గడ్డి పొదలు, అడవులు, తడి నేల, పశువుల మేత ప్రాంతాల్లో ఈ చిగ్గర్లు ఎక్కువగా ఉంటాయి. చాలామంది ఈ ప్రదేశాలకు వివిధ అవసరాల కోసం వెళుంటారు. చిగ్గర్లు ఉన్న ప్రదేశాల్లో నడిచినా.. కూర్చొన్నా.. పని చేసినా.. అవి చర్మంపై అంటుకుని కాటు వేస్తాయి. దీనివల్ల బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి స్క్రబ్ టైఫస్కి కారణమవుతుంది. ఇటీవలి కాలంలో ఏపీలో ఈ కేసులు పెరుగుతున్నాయి. పంట కోత%-%పొలం పనుల సమయంలో చిగ్గర్లు సోకే ప్రమాదం ఉంది. అలాగే తడి నేల కూడా వీటి వ్యాప్తిని ప్రోత్సాహిస్తుంది. జ్వరం వస్తే వైరల్ ఫీవర్గా భావించి మందులు వేసుకుని వైద్య సహాయం తీసుకోకపోవడం వల్ల కూడా కేసులు పెరుగుతున్నాయి.స్క్రబ్ టైఫస్లో లక్షణాలు సాధారణ జ్వరం లాగా ఉంటాయి. అందుకే చాలా మంది గుర్తించలేరు. మొదటివారంలో అధిక జ్వరం, చలి, తీవ్రమైన తలనొప్పి, బాడీ పెయిన్స్, అలసట,




వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉంటాయి. చిగ్గర్లు కాటు వేసిన చోట నల్లటి మచ్చ ఏర్పడుతుంది. ఇది స్క్రబ్ టైఫస్కు క్లాసిక్ సైన్గా చెప్తారు. సాధరణ జ్వరమేనని చికిత్స తీసుకోకపోతే.. ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్కు గురి అవుతాయి. మైకం రావడం, లో బీపీ, అవయవాల పనితీరు దెబ్బతినడం, అత్యవసర ఆరోగ్య ప్రమాదం ఏర్పడటం జరుగుతుంది. అందుకే దీనికి ముందుగానే చికిత్స తీసుకోవాలి. వైద్యులు %×స్త్రీవీ జుూ×ూూ, ాజ=% వంటి టెస్టు చేసి నిర్ధారిస్తారు. ఒకవేళ సమస్య ఉందని తెలిపిస్తే.. యాంటీబయాటిక్స్తోనే ఇస్తారు. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే 24%-%48 గంటల్లో జ్వరం తగ్గుతుంది. విస్మరిస్తే ప్రాణాంతకం అవుతుంది.

**స్క్రబ్ టైఫస్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సహాయం తీసుకోవాలి. పొలాల్లో పనిచేసేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. సాక్సు వేసుకోవడం, ఫుల్ హ్యాండ్స్ ఉన్న దుస్తులు వేసుకోవడం చేస్తే మంచిది. ఇన్సెక్ట్ రిపెలెంట్ వాడితే మంచిది. ఇంటి దగ్గర్లో గడ్డి పొదలు లేకుండా చూసుకోవాలి. ప్రభుత్వం%-%స్వచ్ఛంద సంస్థలు గ్రామాల్లో ఫీవర్ క్యాంపులు నిర్వహించాలి. కానీ సులభంగా చికిత్స చేయగల వ్యాధి. కాబట్టి దీనిపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. లేదంటే అది చివరికి ప్రాణాంతకమవుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

# కేటీఆర్ కు జగ్గారెడ్డి వార్నింగ్




**హైదరాబాద్, డిసెంబర్ 3:**కేసీఆర్ కుటుంబం ఉద్యమం సమయంలో రాజకీయం చేసిందని విమర్శ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

# సంచార్ సేథీపై బ్యాక్ టర్న్,,,

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:**మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్స్టలేషన్పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.కొత్త స్మార్ట్ఫోన్లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో సాఫ్ట్వేర్ అప్డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్ను ప్రీ-ఇన్స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్ను ముందస్తుగానే ఇన్స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్ను ఇన్స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్ను డౌన్లోడ్ చేసుకున్నారు.

# పంచాయితీ సిత్రాలు..

**తండ్రి కొడుకుల మధ్య పోటీ**

**హైదరాబాద్, డిసెంబర్ 3:**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులను వేలం వేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం ఈ వేలం నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో బంధువులు, స్నేహితులు పోటీ పడుతున్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ గ్రామంలో తండ్రీకొడుకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ పడుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గ్రామంలో సర్పంచ్ స్థానానికి తండ్రి మానెగళ్ల రామకృష్ణయ్య, కుమారుడు వెంకటేశ్ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ గ్రామంలో 1,563 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ సర్పంచ్ స్థానానికి మొత్తం 10 నామినేషన్లు దాఖలయ్యాయి.నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. వేలం వేయగా సర్పంచ్ పదవిని రూ. 73 లక్షలకు మహమ్మద్ సమీనా ఖాసీమ్ అనే మహిళ దక్కించుకున్నారు.జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోనూ వేలం పాటలో ఒక వ్యక్తి సర్పంచ్ పదవిని దక్కించుకోగా, గ్రామస్తులు కొందరు సర్పంచ్ వేలంపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనకు సంబంధించి 10 మందిని బైండోవర్ చేసినట్లు తహసీల్దారు తెలిపారు.

# ఎంసీడీ ఎన్నికల్లో బీజేపీ.. హవా..

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:**ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ హవా చూపించింది. 12 డివిజన్లకు జరిగిన ఉపఎన్నికల్లో 7 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. మిగతా ఐదు స్థానాల్లో మూడింటిని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఒకటి కాంగ్రెస్ గెలుచుకోగా.. మరో స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల ఫలితాలను ఈరోజు (డిసెంబర్ 3న) ప్రకటించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12 వార్డులకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. తొలి రౌండ్ల నుండి ప్రకటించిన ఫలితాల వరకు, అనేక స్థానాల్లో ఆసక్తికరమైన పోటీలు జరిగాయి. కొన్ని ప్రాంతాలలో, బీజేపీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించగా, మరికొన్ని చోట్ల, ఆప్ తన ఉనికిని చాటుకుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ కూడా కీలక స్థానాన్ని గెలుచుకోవడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచింది. బీజేపీకి చెందిన రేఖా రాణి దిచౌన్ కలాన్లో 5,637 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**సంగం విహార్లో కాంగ్రెస్ ఘన విజయం**

సంగం విహార్ వార్డులో కాంగ్రెస్ గెలుచుకుని అద్భుతమైన పునరాగమనం చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ చౌదరి 12,766 ఓట్లను సాధించగా, బీజేపీకి చెందిన సుబ్రజిత్ గౌతమ్ 9,138 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. చాలా కాలం తర్వాత ఈ విజయం కాంగ్రెస్కు మనోధైర్యాన్ని పెంచింది.

**ఆప్ ఆధీనంలోకి దక్షిణ పూరి**

దక్షిణ పూరి వార్డులో ఆమ్ ఆద్మీ పార్టీ తన బలమైన పట్టును నిలబెట్టుకుంది. ఆప్ అభ్యర్థి రామ్ స్వరూప్ కనోజియా 12,372 ఓట్లతో గెలుపొందగా, బీజేపీకి చెందిన రోహిణి 10,110 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. ఈ విజయం దక్షిణ ఢిల్లీలో ఆప్ పట్ల ప్రజల విశ్వాసానికి చిహ్నంగా భావిస్తున్నారు.

**చాందినీ చౌక్, షాలిమార్ బాగ్లలో బీజేపీ**

చాందినీ చౌక్ వార్డులో బీజేపీ తన పట్టును నిలుపుకుంది.



విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి సుమన్ గౌర్ గుప్తా 7,825 ఓట్లు సాధించగా, ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి హర్ష్ శర్మ 6,643 ఓట్లు దక్కించుకున్నారు. చారిత్రాత్మకమైన చాందినీ చౌక్ ప్రాంతంలో ఈ విజయం బీజేపీకి రాజకీయ ప్రోత్సాహకంగా పరిగణించడం జరుగుతుంది. బీజేపీకి చెందిన మనీషా దేవి ద్వారకా బి స్థానాన్ని గెలుచుకున్నారు. షాలిమార్ బాగ్ వార్డులో బీజేపీ మరింత బలంగా రాణించింది. బీజేపీకి చెందిన అనితా జైన్ 16,843 ఓట్లను సాధించారు. ఇది ఈ ఉప ఎన్నికలో సాధించిన అతిపెద్ద విజయాలలో ఒకటి. ఆప్ అభ్యర్థి బబితా రాణా 6,742 ఓట్లను పొందారు. షాలిమార్ బాగ్లో జరిగిన ఈ అఖండ విజయం రాజధాని ఉత్తర ప్రాంతాలలో బీజేపీ బలమైన పట్టును ప్రతిబింబిస్తుంది.

**ఉనికిని చాటుకున్న %ూ×ఖీదీ**

ఢిల్లీ రాజకీయాల్లో సాధారణంగా ఆప్, బీజేపీ మధ్య పోటీ ఉంటుంది. కానీ ఈసారి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (%ూ×ఖీదీ%) ఒక స్థానంలో విజయం సాధించడం ద్వారా దృష్టిని ఆకర్షించింది. ఈ ఆధిక్యం కొన్ని వార్డులలో స్థానిక సమస్యలు, ప్రాంతీయ నాయకుల బలమైన ప్రభావాన్ని చూపుతారని మరోసారి సూచిస్తుంది.12 వార్డులలో, వినోద్ నగర్ వార్డులో అత్యంత ఆసక్తికరమైన పోటీ కనిపించింది. పోటీ త్రిముఖ పోటీగా మారింది. బీజేపీ నుండి సరళ చౌదరి, ఆప్ నుండి గీతా రావత్ సహా అనేక మంది స్వతంత్ర, చిన్న పార్టీ అభ్యర్థులు ఈ స్థానంలో పోటీ పడ్డారు. వినోద్ నగర్లో సగటు కంటే తక్కువ పోలింగ్ శాతం నమోదైంది. మొత్తం 36.47% పోలింగ్ నమోదైంది. ఇది ఫలితాలను మరింత ఉత్తేజపరిచింది. ఈ సీటును ఎట్టకేలకు బీజేపీ కైవసం చేసుకుని ఎంసీడీపై తన పట్టును పదిలం చేసుకుంది. బీజేపీకి చెందిన సరళ చౌదరి 1,769 ఓట్లతో గెలిచారు.

**ఎన్నికల్లో ఎవరు ఎక్కడి నుంచి గెలిచారు?**

వినోద్ నగర్ %-% బీజేపీకి చెందిన సరళ చౌదరి 1769 ఓట్లతో గెలిచారు.

ద్వారకా బి %-% బీజేపీకి చెందిన మనీషా దేవి 9,100 ఓట్ల తేడాతో గెలిచారు

అశోక్ విహార్ %-% బీజేపీకి చెందిన వీణా అసిజా 405 ఓట్లతో గెలిచారు

గ్రేటర్ కైలాష్ %-% బీజేపీకి చెందిన అంజుమ్ మోడల్ 4,165 ఓట్లతో గెలిచారు.

దించౌ కాలా %-% బీజేపీకి చెందిన రేఖా రాణి 5,637 ఓట్లతో గెలుపొందారు.

చాందినీచౌక్ %-% బీజేపీకి చెందిన సుమన్ కుమార్ గుప్తా 1182 ఓట్లతో గెలిచారు.

చాందిని మహల్ %-% స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ ఇమ్రాన్ 4,592 ఓట్లతో గెలిచారు.

ముండ్కా %-% ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన అనిల్ 1577 ఓట్లతో గెలిచారు.

సంగం విహార్ ఎ %-% కాంగ్రెస్కు చెందిన సురేష్ చౌదరి 3628 ఓట్లతో గెలిచారు.

షాలిమార్ బాగ్ బి %-% బీజేపీకి చెందిన అనితా జైన్ అత్యధికంగా 10,101 ఓట్లతో గెలిచారు.

పూరీ సౌత్ %-% ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రామ్ స్వరూప్ కనోజియా 2,262 ఓట్లతో గెలుపొందారు.

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నారాయణ %-% రాజన్ అరోరా 148 ఓట్లతో గెలిచారు.

# నా మాటలు వక్రీకరించారు

**హైదరాబాద్, డిసెంబర్ 3:**ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు చేయడంపై వివాదం

**హైదరాబాద్, డిసెంబర్ 3:**తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణకు ముందే వివాదం మొదలైంది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రవీంద్రభారతి ప్రాంగణంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగా నటుడు శుభలేఖ సుధాకర్తో పాటు కమిటీ సభ్యులతో కలిసి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నాడు రవీంద్ర భారతిలో విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు.లెజెండరీ సింగర్ ఎస్పీ బాలు విగ్రహం రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడంపై వివాదం మొదలైంది. “రవీంద్రభారతి ప్రాంగణంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఎందుకు?” అని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ ఈ విగ్రహ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే అంశంపై పృథ్వీరాజ్ మాట్లాడుతుండగా.. అక్కడికి చేరుకున్న సినీ నటుడు శుభలేఖ సుధాకర్ ఆయన మాటలను అడ్డుకుని వారించే ప్రయత్నం చేశారు. తనను అడ్డుకోవడానికి మీరు ఎవరు, మీకు ఏం హక్కు ఉందని ఉద్యమకారుడు ప్రశ్నించారు. కెమెరా ఎందుకు లాక్కుంటున్నారు, భావ ప్రకటనా స్వేచ్ఛ అందరికి ఉంటుందని, ఇలా కెమెరాలు లాక్కుని, మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. శుభలేఖ సుధాకర్ సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఇందుకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ వారి విగ్రహాలు ఎందుకు అని ప్రశ్నిస్తూ.. ఎస్పీ బాలు తెలంగాణ వ్యతిరేఖి అని సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు పదేళ్ల కిందట తెలంగాణ గీతాన్ని ఆలపించే గౌరవం ఆయనకు ఇవ్వగా అందుకు ఎస్పీ బాలు నిరాకరించారని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిందన్న లైన్లను పాట నుంచి తొలగించాలని, అప్పుడే పాడతానని చెప్పిన బాలు విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ మరిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్పీ బాలు విగ్రహాన్ని తెలంగాణలో పెట్టాల్సిన అవసరం లేదని, తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ఎందరో ప్రముఖులు ఉన్నారని, ముందుగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పాడేందుకు నిరాకరించిన వ్యక్తి ఎస్పీ బాలు విగ్రహం ఇక్కడ అవసరం లేదన్నారు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన పైడి జయరాజ్ జాతీయ స్థాయిలో 8 భాషల్లో సినిమాలు చేశారు. ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి తెలంగాణకు సినిమా వాళ్లు వస్తే తన భూములు దానం చేశారని గుర్తుచేశారు.జానపద సినిమాలతో ఖ్యాతిగాంచిన కత్తి కాంతారావు, ముచ్చర్ల సత్యనారాయణ, వరంగల్ శంకర్, సారంగపాణి, గద్దర్ లాంటి వారి విగ్రహాలు పెట్టడానికి బదులుగా ఏపీకి చెందిన వారి విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదని, దీనిపై పోరాటం చేస్తామని ఉద్యమకారుడు పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, పైడి జయరాజ్ లాంటి తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు పెడితే మంచిదన్నారు. ఎస్పీ బాలు లగడిపాటి లాంటి వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎందరో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించారని, ఈ గడ్డమీద పుట్టిన, ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖుల విగ్రహాలు ఆవిష్కరించాలన్నారు. డిసెంబర్ 14న చేయనున్న ఎస్పీ బాలు విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుని తీరాలని ఉద్యమకారుడు పిలుపునిచ్చారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగావాహన తనిఖీలు

## దొంగల మర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.“ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని ,అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు.చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఎస్పీ వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ సందీప్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లులు అడిగినందుకు: సర్పంచులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ సర్కారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట :** గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం.కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసిందిసిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ లోకి వలసల వెల్లువ కాంగ్రెస్, బీఎస్పీ ఖాళీ.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడించాలి.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు,2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను గోస పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచులను జైలు పాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారు.గ్రామాల్లో ఖర్చులు భరించలేక పంచాయతీ కార్యదర్శులు లీవులు పెట్టి వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది.కనీసం స్ట్రీట్ లైట్స్ నిర్వహణ లేక గ్రామాలు చీకటిమయం అయిపోయాయి. పారిశుధ్యం పడకేసి విషజ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి.

చేరికల వివరాలు:

మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవి రవీందర్, గ్రామ అధ్యక్షుడు ఎక్కడ దేవి శ్రీశైలం ఆధ్వర్యంలో..కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామం కాంగ్రెస్ నుండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, కమ్మరి రవి, బీఎస్పీ మండల్ ప్రెసిడెంట్ బక్కోళ్ల కర్ణాకర్, విలేజ్ ప్రెసిడెంట్ ఎడబాట్ల రాజు, గుర్రం పరశు రాములు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెర్క రంగస్వామి, రాగం అనిల్, రసం కార్తీక్ తదితరులు చేరారు.గజ్వేల్ మండలం, దాతర్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి తలారి స్వాతి స్వామి, అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తోట గోపాలకృష్ణ, గూడూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సుమన్, తలారి సత్యనారాయణ, తలారి సాయిబాబా ఆధ్వర్యంలో.. జూపల్లి మధు, వనం నరేష్, కంటే ప్రశాంత్, దుబ్బల రమేష్, దుబ్బల రాజు, దుబ్బల సిద్ధూ, జూపల్లి కృష్ణ తదితరులు చేరారు.జగదేవ్‌పూర్ మండలం బందతిమ్మాపూర్ గ్రామానికి చెందిన కీసరీ నరసింహ మరియు తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి, నాయకులు పార్టీలో చేరారు.కాంగ్రెస్, బీఎస్పీల నుండి వచ్చిన నాయకులకు పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని హరీష్ రావు సూచించారు.

# హిల్ట్ భూములపై బీఆర్ఎస్ పోరాటం



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను ‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీపేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన ‘నిజనిర్ధారణ బృందాలను’ నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు ‘మల్టీ యూజ్ జోన్’ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనలలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని, వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేశారు. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును, ప్రభుత్వాలు అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన అంశాన్ని, వాటి అసలు ఉద్దేశాలను ఈ బృందాలు ప్రజలకు వివరించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీలలో స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం ఃఖీూ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. క్లస్టర్–1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ మరియు మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించి స్కామ్ ఎలా జరుగుతుందో వివరించనున్నారు. క్లస్టర్–2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్–3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను సందర్శించి భూముల ధర, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలకు వివరిస్తారు.ముఖ్యంగా క్లస్టర్–4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మరోవైపు క్లస్టర్–5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్–6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్–7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్, హయత్ నగర్ లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్–8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

## కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్‌లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**కోరుట్ల :** పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో ప్రతి ఏడాది లాగే డిసెంబర్ 2న మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధు లకు అంకితమిస్తూ ఈ కార్యక్రమనీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాన్ని నియంత్రించాల్సి న అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేత లకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డివన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటిల్లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ



**జగిత్యాల :** ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల కు చెందిన విద్యార్థులుకె. చైతన్య జూనియర్స్ కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, బి. సౌమిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ )విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ -14 లో కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని ఎస్పీ తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ సూచించారు.

## పవన్ సినిమాలు ఆడనివ్వం




**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన “కోనసీమ దిష్టి” వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... పవన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. “పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను తీవ్రంగా బాధించాయి. తెలంగాణ ప్రజల దిష్టి వల్ల కాదు, గత ఆంధ్ర పాలకుల వల్లే ఇక్కడి ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగారు. ఈ విషయం తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. తెలంగాణలోని ఒక్క థియేటర్‌లో కూడా ఆయన సినిమా విడుదల కాదు” అని స్పష్టం చేశారు.అనంతరం పవన్ సోదరుడు చిరంజీవిని ప్రస్తావిస్తూ.. “చిరంజీవి ఒక సూపర్ స్టార్, ఆయన చాలా మంచి వ్యక్తి. కానీ, పవన్ కల్యాణ్‌కు రాజకీయ అనుభవం లేనట్లుంది. అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు” అని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. పవన్ వ్యాఖ్యలపై తెలంగాణలో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

**అసలు పవన్ ఏమన్నారంటే?**

ఇటీవల పవన్ గోదావరి జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి జిల్లాల పచ్చదనం వల్లే ఆంధ్రప్రదేశ్ విడిపోయిందని అన్నారు. తెలంగాణ నేతల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# కాళ్ల పిక్కలు పట్టేసి, విపరీతమైన నొప్పి కలుగుతుందా?



నేటి కాలంలో చాలా మందికి పాదాలు, మడమలలో నొప్పి ఎక్కువగా ఉండటం మీరు గమనించే ఉంటారు. ఇది సాధారణమైనదిగా చాలామంది విస్మరిస్తారు. కానీ పాదాల నొప్పికి అసలు కారణం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? శరీరానికి సరైన మొత్తంలో విటమిన్లు అందనప్పుడు, అది కండరాలు, నరాలపై ప్రతికూల ప్రభావాన్ని.. నేటి బిజీ జీవనశైలిలో అధిక మందికి తమ ఆరోగ్యంపై శ్రద్ధ ఉండటం లేదు. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో పోషకాల లోపం ఏర్పడుతుంది. దీని కారణంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పోషకాల లోపం వల్ల అనేక వ్యాధుల ప్రమాదం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా నేటి కాలంలో చాలా మందికి పాదాలు, మడమలలో నొప్పి ఎక్కువగా ఉండటం మీరు గమనించే ఉంటారు. ఇది సాధారణమైనదిగా చాలామంది విస్మరిస్తారు. కానీ పాదాల నొప్పికి అసలు కారణం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? శరీరానికి సరైన మొత్తంలో విటమిన్లు అందనప్పుడు, అది కండరాలు, నరాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది నొప్పి, జలదరింపు, బలహీనత, తిమ్మిరి వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇది సాధారణంగా విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ లోపం వల్ల వస్తుంది. ఎముకలు, కండరాల ఆరోగ్యానికి విటమిన్ డి చాలా అవసరం. శరీరంలో ఇది లోపిస్తే ఎముకల నొప్పి, దృఢత్వం, కండరాల బలహీనత ప్రారంభమవుతుంది. అధిక కాలంగా ఇది కొనసాగితే నడవడానికి కూడా కష్టతరం అవుతుంది. నరాల ఆరోగ్యానికి విటమిన్ బి12 చాలా అవసరం. దీని లోపం నరాలను దెబ్బతీస్తుంది. తిమ్మిరి, జలదరింపు, బలహీనత, కాళ్ళలో నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. ఈ లోపాన్ని అధిగమించడానికి మాంసాహార ఆహారం తీసుకోవాలి. చేపలు, గుడ్లను ఆహారంలో తీసుకోవాలి. పాలు, పెరుగు, పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా మంచి ఎంపికలు. దీనితో పాటు విటమిన్ బి12, పప్పుధాన్యాలు తప్పక తీసుకోవాలి. శరీరంలో ఐరన్ లోపం ఉంటే కాళ్ళ నొప్పి, కండరాల తిమ్మిరి, అలసట వంటి సమస్యలు సంభవించవచ్చు. ఈ లోపాన్ని పూరించడానికి ఆహారంలో ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం పాలకూర, ఆపిల్, దానిమ్మ, దుంపలను తినడం ప్రారంభించాలి. అలాగే శనగలు, బెల్లం, గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు కూడా ఐరన్ లోపాన్ని పూరించడానికి సహాయపడతాయి. శరీరంలో శక్తిని నిర్వహించడానికి మెగ్నీషియం చాలా అవసరం. శరీరంలో అది లోపిస్తే శరీరంలోని అనేక భాగాలలో నొప్పులు కనిపిస్తాయి. పాదాల నొప్పి వాటిలో ఒకటి. మెగ్నీషియం లోపాన్ని పూరించాలనుకుంటే బీన్స్, తృణధాన్యాలు, గింజలు తినాలి. విటమిన్ లోపం మాత్రమే కాదు పాదాల నొప్పికి కారణమయ్యే మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి. శరీరంలో మెగ్నీషియం, కాల్షియం లోపం మాత్రమే కాదు ఆర్థరైటిస్, నరాల మీద ఒత్తిడి, మధుమేహం వల్ల నరాలు దెబ్బతినడం వల్ల కూడా పాదాలలో నొప్పి వస్తుంది.

# అరటి ఆకులో భోజనం చేస్తే ప్రయోజనాలు ఉన్నాయా?

భారతీయ సంస్కృతిలో ఆహారం తీసుకునే విధానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు వివిధ మార్గాల్లో ఆహారాన్ని వడ్డిస్తారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై ఆహారం తినడం మంచిదని భావిస్తారు. ఇది వారి సంప్రదాయం, సంస్కృతిలో ఒక భాగం. వివాహాల నుండి పండుగలు, ఏదైనా ప్రత్యేక రోజు వరకు, దక్షిణ భారతదేశ ప్రజలు అరటి ఆకులపై ఆహారాన్ని వడ్డిస్తారు. అరటి ఆకులపై తినడం కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. భారతీయ సంస్కృతిలో ఆహారం తీసుకునే విధానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు వివిధ మార్గాల్లో ఆహారాన్ని వడ్డిస్తారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై ఆహారం తినడం మంచిదని భావిస్తారు. ఇది వారి సంప్రదాయం, సంస్కృతిలో ఒక భాగం. వివాహాల నుండి పండుగలు, ఏదైనా ప్రత్యేక రోజు వరకు, దక్షిణ భారతదేశ ప్రజలు అరటి ఆకులపై ఆహారాన్ని వడ్డిస్తారు. అరటి ఆకులపై తినడం కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. దీని కారణంగా ఇప్పుడు అనేక ఇతర ప్రదేశాలలో అరటి ఆకులను ఆహారం తినడానికి ఉపయోగిస్తున్నారు. ఆరోగ్య దృక్కోణం నుండి పరిశీలిస్తే, అరటి ఆకులలో పాలీఫెనాల్స్ ఉన్నాయని చెబుతారు. ఇవి ఒక రకమైన యాంటీఆక్సిడెంట్. దీనితో పాటు, ఇది బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అదే సమయంలో, దీని అత్యంత ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది పర్యావరణ అనుకూలమైనది. అయితే, కొంతమంది మనస్సులో అరటి ఆకులు ఆహార రుచిని కూడా మారుస్తాయా అని అంటారు. అరటి ఆకులను భారతదేశంలోనే కాకుండా లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా వంటి దేశాలతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో వంట చేయడానికి, ఆహారాన్ని వడ్డించడానికి ఉపయోగిస్తారు. దక్షిణ భారతదేశంలో, తాజా అరటి ఆకులపై ఆహారాన్ని తింటారు. థాయిలాండ్, ఇండోనేషియాలలో, అరటి ఆకులను ఆవిరి చేయడం ద్వారా ఆహార పదార్థాలను వండడానికి ఉపయోగిస్తారు. అరటి ఆకులు వాటికంటూ ప్రత్యేకమైన రుచిని కలిగి ఉండకపోయినా, వేడి ఆహారాన్ని అరటి ఆకులపై ఉంచినప్పుడు, వేడి కారణంగా ఆకులు వాటి సహజ నూనెను విడుదల చేస్తాయి. ఇది ఆహారానికి మంచి వాసనను ఇస్తుంది. ఈ రుచిని మొత్తం ఆహారంలో కలిపినప్పుడు, ఆహారం మరింత తాజాగా, రుచికరంగా ఉంటుంది.



వేడి కారణంగా, ఆకుపై ఉన్న సహజ మైనపు పూత కొన్ని సమ్మేళనాలను విడుదల చేస్తుంది. ఇది ఆహారానికి భిన్నమైన వాసనను ఇవ్వడమే కాకుండా, భిన్నమైన రుచిని కూడా ఇస్తుంది. అంటే, మొత్తంమీద, అరటి ఆకు కొంతవరకు ఆహారం రుచిని పెంచుతుంది. అరటి ఆకులపై ఆహారం తినడం వల్ల కొన్ని గొప్ప ప్రయోజనాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఈ ఆకులో పాలీఫెనాల్స్‌తో పాటు విటమిన్లు ఎ, సి కూడా కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, అరటి ఆకుపై వేడి ఆహారాన్ని ఉంచినప్పుడు, ఈ పోషకాలన్నీ ఆహారంలో కలిసిపోతాయి. ఇది దాని పోషక విలువను మరింత పెంచుతుంది.

# పసిబిడ్డలకు పాలు పట్టించేటప్పుడు ఈ తప్పులు అస్సలు చేయకండి!



పసిబిడ్డలకు తల్లిపాలు పట్టించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. సరైన పద్ధతిలో పాలు ఇవ్వకపోతే బేబీకి శ్వాస సమస్యలు, జీర్ణ సమస్యలు రావచ్చు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యం. కాబట్టి ప్రతి తల్లి సరైన పొజిషన్, శుభ్రత, పోషకాహారం పాటిస్తూ పాలు పట్టించడం అవసరం.పసిబిడ్డలకు పాలు పట్టించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్నిసార్లు పాలు గొంతులో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడే ఛాన్స్ ఉంటుంది. అలాంటి ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే.. ప్రతి తల్లి ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోవడం చాలా అవసరం. తల్లిపాలలో బేబీ గ్రోత్ కి కావాల్సిన ప్రోటీన్స్, ఫ్యాట్స్, విటమిన్స్, యాంటీబాడీస్ అన్నీ ఉంటాయి. పుట్టిన వెంటనే వచ్చే మొదటి పాలు (కొలొస్ట్రమ్) బేబీ ఇమ్యూనిటీని పెంచి, వ్యాధుల నుంచి కాపాడతాయి. డాక్టర్స్ చెబుతున్నదాని ప్రకారం.. మినిమమ్ ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి. ఆ తర్వాత రెండేళ్ల వయసు వరకు కూడా కొనసాగించవచ్చు. పాలిచ్చేటప్పుడు బేబీని ఎలా పట్టుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. కూర్చుని పాలివ్వడం సేఫ్. పడుకుని పాలు ఇస్తే బేబీకి సరిగా అందకపోవచ్చు. తల్లి కంఫర్టబుల్ గా కూర్చుని దిండుకు ఆనుకోవాలి. బేబీ నోటిలో నిపుల్ మాత్రమే కాకుండా.. దాని చుట్టూ ఉన్న బ్రౌన్ ఏరియా కూడా ఉండేలా చూసుకోవాలి. ఒక వైపు పూర్తిగా పాలు ఇచ్చాక.. తర్వాత మరో వైపు ఇవ్వడం బెస్ట్. బేబీ నిద్రపోతున్నప్పుడు అస్సలు పాలివ్వకూడదు. పాలు పట్టించిన తర్వాత బేబీని భుజంపై వేసుకుని నెమ్మదిగా వీపుపై తట్టాలి. దీని వల్ల లోపలికి వెళ్లిన గాలి తేన్పు (బర్ప్) ద్వారా బయటకు వస్తుంది. ఇది పాలు గొంతులో అడ్డుకోకుండా హెల్ప్ చేస్తుంది.బేబీ ప్రాపర్ గా బ్రీత్ చేస్తుందో లేదో ఎప్పుడూ చెక్ చేస్తూ ఉండాలి.బేబీకి సరిపడా తల్లిపాలు ఇస్తుంటే.. ఎక్స్ట్రాగా వాటర్ ఇవ్వాల్సిన పనిలేదు. పాలిచ్చే తల్లి తగినన్ని నీళ్లు తాగడం, హెల్తీ ఫుడ్ తీసుకోవడం చాలా ముఖ్యం. పప్పులు, ఆకుకూరలు, ఫైబర్ ఉన్న ఫుడ్ ఎక్కువగా తినాలి. తల్లి మైండ్ పీస్‌ఫుల్‌గా ఉంటేనే పాలు బాగా పడతాయి. అందుకే ప్రశాంతమైన వాతావరణం ముఖ్యం.

# మంచి నిద్రకోసం ఢిన్నర్‌లో ఏది తినడం బెస్ట్!


రాత్రి భోజనం సమయంలో అన్నం తినాలా? లేదా చపాతీలు తినాలి అనే సందేహం చాలా మందితో ఉంటుంది. కొందరు అన్నం తినడం బెస్ట్ అంటే మరికొందరు చపాతి బెస్ట్ అంటారు. రాత్రి భోజనం సమయంలో అన్నం తినాలా? లేదా చపాతీలు తినాలి అనే సందేహం చాలా మందితో ఉంటుంది. అయితే ఈ రెండూ భారతీయ ఆహారంలో ప్రధానమైన ఆహారాలు. కానీ అవి జీర్ణక్రియ, నిద్ర నాణ్యతను భిన్నంగా ప్రభావితం చేస్తాయి. నిద్రను నియంత్రించడంలో కార్బోహైడ్రేట్లు ప్రత్యక్ష పాత్ర పోషిస్తాయి. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలు సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఈ హార్మోన్లు శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి. అయితే ఇక్కడ మనకు



కార్బోహైడ్రేట్ రకం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే సాధారణ కార్బోహైడ్రేట్లు (తెల్ల బియ్యం వంటివి) త్వరగా జీర్ణమవుతాయి, అయితే సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు (హోల్ వీట్ బ్రెడ్ వంటివి) శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తాయి. రాత్రి భోజనం: మీకు రాత్రి భోజనం త్వరగా జీర్ణం కావాలనుకుంటే రైస్‌ను తీసుకోండి. ఇది కడుపుకు తేలికగా ఉంటుంది. అలాగే త్వరగా జీర్ణం అవుతుంది. అందుకే చాలా మంది దీనిని రాత్రి భోజనంలో ఇష్టపడతారు. అధ్యయనాల ప్రకారం, బియ్యం వంటి అధిక గ్లైసెమిక్ ఆహారాలు మెదడులో ట్రిప్టోఫాన్‌ను వేగంగా విడుదల చేయడం ద్వారా మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడతాయి. రాత్రి చపాతీ: గోధుమ చపాతీలలో ఫైబర్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అవి శక్తిని నెమ్మదిగా రిలీజ్ చేస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిల హెచ్చుతగ్గులు నివారిస్తాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు లేదా మధుమేహ వ్యాధిగ్రస్తులకు వీటిని తీసుకోవడం ఉత్తమం. అలాగే, చపాతీ జీర్ణం కావడానికి అన్నం కంటే ఎక్కువ సమయం పడుతుంది, కాబట్టి రాత్రిపూట ఎక్కువ మొత్తంలో తినడం వల్ల బరువుగా లేదా ఉబ్బరం అనిపించవచ్చు. మీరు రాత్రి భోజనంలో సులభంగా జీర్ణమయ్యే ఆహారం కావాలనుకున్న, పడుకునే ముందు మీ శరీరాన్ని ఓవర్‌లోడ్ చేయకూడదనుకున్నా, అన్నం తినడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే ఇది త్వరగా జీర్ణమై మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. అలా కాదని మీకు చాలా సమయం కడుపు నిండినట్లు ఉండానుకున్నా, రక్తంలో చక్కెర సమతుల్యతను మెరుగుపరుచుకోవాలనుకుంటే మీరు చపాతీ తినడం బెస్ట్. చివరగా, మితంగా తినడం చాలా ముఖ్యం. అన్నం, చపాతీ రెండూ సరైన పరిమాణంలో తీసుకుంటే, మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి.

# పిల్లలు ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నారా..?

ఇప్పటి కాలంలో పిల్లలు మొబైల్ కి బానిసలవ్వడం తల్లిదండ్రులకు పెద్ద సవాలుగా మారింది. ఫోన్ లాక్కోవడం సమస్యకు పరిష్కారం కాదు.. దానికి బదులు కొత్త విషయాలపై ఆసక్తి కలిగించే వాతావరణం సృష్టించాలి. ఆటలు, హాబీలు, పుస్తకాలు, బయట గేమ్స్ ద్వారా పిల్లల్ని మొబైల్‌కి దూరం పెట్టవచ్చు.పిల్లలు మొబైల్‌కు బానిసలు అవ్వకుండా చూడటం ఈరోజుల్లో తల్లిదండ్రులకు ఒక పెద్ద సమస్యగా మారింది. ఈ సమస్యకు పరిష్కారం కేవలం ఫోన్ లాగేసుకోవడం కాదు.. పిల్లలు ఫోన్‌వైపు చూడకుండా ఒక మంచి వాతావరణాన్ని సృష్టించడమే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ డిజిటల్ ప్రపంచంలో ఫోన్ ను పిల్లల జీవితాల నుంచి పూర్తిగా దూరం చేయడం దాదాపు అసాధ్యం. చదువుతో సహా అనేక పనులకు ఇప్పుడు టెక్నాలజీ అవసరం. అంతేకాకుండా ఏదైనా వస్తువును లాగేసుకుంటే అది తమ హక్కు అనే భావన




పిల్లల్లో పెరిగి వారు మొండిగా ప్రవర్తించే అవకాశం ఉంది. అందుకే ఇది చేయవద్దు అని చెప్పే బదులు.. దీనికి బదులు ఇది చేయండి అని ప్రోత్సహించడం మంచిది. పిల్లల నుంచి ఫోన్ లాక్కునే బదులు.. వారి జీవితంలో ఉత్సాహం కలిగించే కొత్త విషయాలను పరిచయం చేయాలి.ఆటలు.. బయట ఆడుకోవడం లేదా స్విమ్మింగ్ లాంటివి నేర్పించడం.హాబీలు.. పాటలు, డ్యాన్స్ లేదా ఏదైనా కొత్త కళ నేర్చుకునేలా ప్రోత్సహించడం.పుస్తకాలు.. వారికి ఇష్టమైన కథల పుస్తకాలను కొనివ్వడం. పిల్లలకు ఎలాంటి వాతావరణం ఇస్తున్నామో ఆలోచించడం చాలా ముఖ్యం. సాంకేతికత లేని పాత రోజుల్లో మనం ఎలా ఆడుకున్నామో వారికి చెప్పండి. ఇసుకలో ఆడుకునే అవకాశం, స్విమ్మింగ్ నేర్చుకునే అవకాశం వంటివి వారికి కల్పించండి. అలాంటి వాతావరణం ఉంటే వారికి ఫోన్‌తో పని ఉండదు, వారు దాన్ని అవసరం అని భావించరు.

# బిజినెస్

## ఎగుమతులకు టారిఫ్ సెగ

**న్యూఢిల్లీ :** దేశీయ ఎగుమతులకు టారిఫ్ సెగ గట్టిగానే తగిలింది. దేశీయ ఉత్పత్తులపై అగ్రరాజ్యం అమెరికా ప్రతీకార సుంకాలను విధించడంతో ఎగుమతులు భారీగా కుంగాయి. ఈ ఏడాది మే నెల నుంచి అక్టోబర్ చివరినాటికి ఎగుమతులు 28 శాతానికి పైగా పడిపోయాయి. దేశీయ ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను 50 శాతానికి పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయంతో ఎగుమతులు 6.31 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. క్రితం ఏడాది ఇదే నెలలో ఎగుమతైన 8.83 శాతంతో పోలిస్తే 28.5 శాతం తగ్గాయని గ్లోబల్ ట్రేడ్ రీసర్చ్ ఇనిషియేటివ్(జీటీఆర్) ఆందోళనను వ్యక్తంచేసింది. దేశీయ ఎగుమతుల్లో అత్యధికంగా అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ప్రతీకార సుంకాలను విధించడం వల్లనే ఎగుమతులు తగ్గుముఖం పట్టాయని జీటీఆర్ఐ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఏప్రిల్ 2న పది శాతంగా ఉన్న టారిఫ్..ఆగస్టు 7 నాటికి సుంకాలను 25 శాతానికి పెంచింది. అలాగే అదే నెల చివరి నాటికి టారిఫ్‌ను రెండింతలు పెంచి 50 శాతానికి సవరించింది. అప్పటి నుంచి ఇదే టారిఫ్ అమలులో ఉన్నది. రష్యా చమురును కొనుగోలు చేసినందుకుగాను ట్రంప్ భారత్‌పై కక్ష కట్టి టారిఫ్‌ను అమాంతం పెంచారు. దీంతో దేశీయ తయారీదారులు అమెరికాను ఎగుమతులు తగ్గించి, ఇతర దేశాల్లో తమ ఉత్పత్తులకు డిమాండ్ పెంచడానికి ఆసక్తి చూపుతున్నారు. టారిఫ్‌ల విధింపుపై భారత్-అమెరికా దేశాల మధ్యజరుగుతున్న చర్చలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. త్వరలో శుభవార్త వింటారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించినప్పటికీ చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులు భారత్‌లో పర్యటించి దేశీయ అధికారులతో చర్చలు జరిపినప్పటికీ తుది నిర్ణయం తీసుకోవడంలో మాత్రం జాప్యం జరుగుతున్నది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా అమెరికా వెళ్లి అక్కడి అధికారులతో చర్చలు జరిపారు. వీరి ప్రతిపాదనలపై ఆయా ప్రభుత్వాలు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలుస్తున్నది. భారత్‌పై అత్యధిక టారిఫ్‌లను




విధించిన అమెరికా.. చైనా, జపాన్ దేశాలపై మాత్రం కరుణ చూపించింది. చైనాపై 150 శాతం పన్ను విధించిన యూఎస్ ఆ తర్వాతి క్రమంలో దీనిని 30 శాతానికి కుదించింది. అలాగే జపాన్‌పై 15 శాతం టారిఫ్‌ను వసూలు చేస్తున్నది.

### ఫార్మా, స్మార్ట్‌ఫోన్లు డౌన్

అమెరికాకు ఎగుమతయ్యే వాటిలో అత్యధికంగా ఉన్న ఫార్మాస్యూటికల్స్, స్మార్ట్‌ఫోన్లు, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు భారీగా నీరసించాయి. అక్టోబర్ నెల ఎగుమతుల్లో 40.3 శాతంగావున్న వీటి వాటా 25.8 శాతానికి పడిపోయింది. మే నెలలో 3.42 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరగగా, అక్టోబర్ నెలకు 2.54 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ దేశాల మధ్య టారిఫ్ యుద్ధం తెరపైకి రావడంతో ఇనుప ఖనిజం, స్టీల్, అల్యుమినియం, రాగి, వాహన విడిభాగాల వాటా 7.6 శాతానికి పడిపోయింది. ఈ విభాగ ఎగుమతులు 23.8 శాతం తగ్గి 629 మిలియన్ డాలర్ల నుంచి 480 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. వీటితోపాటు జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, సోలార్ ప్యానెల్, టెక్స్‌టైల్స్, గార్మెంట్, కెమికల్స్, సముద్రపు ఉత్పత్తుల ఎక్స్‌పోర్ట్స్ కూడా 52.1 శాతం నుంచి 31.2 శాతానికి జారుకున్నాయి. విలువ పరంగా చూస్తే 4.78 బిలియన్ డాలర్ల నుంచి 3.28 బిలియన్ డాలర్లకు తగ్గినట్టు జీఆర్‌టీఐ వెల్లడించింది. ఎగుమతుల వృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని జీటీఆర్ఐ సూచిస్తున్నది. మే నెల నుంచి అక్టోబర్ వరకు దేశీయ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 36 శాతం తగ్గాయి. వీటి విలువ 2.29 బిలియన్ డాలర్ల నుంచి 1.50 డాలర్లకు చేరుకున్నాయి. నెలవారీగా జూన్‌లో 2 బిలియన్ డాలర్లు కాగా, జూలై 1.53 బిలియన్ డాలర్లకు, ఆగస్టులో 964.8 మిలియన్ డాలర్లకు, సెప్టెంబర్ నెలలో 884.6 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కానీ, అక్టోబర్ నెలలో మాత్రం తిరిగి కోలుకుని 1.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఔషధాల ఎగుమతులు 1.6 శాతం తగ్గుముఖం పట్టగా.. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 15.5 శాతం పతనం చెందాయి.

## ఎఫ్ఎస్‌టీసీలో అదానీ గ్రూప్‌నకు వాటాలు




డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ గ్రూప్ తాజాగా పైలట్లకు శిక్షణ విభాగంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకు సంబంధించి ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్ (ఎఫ్ఎస్‌టీసీ)లో 72.8 శాతం వాటాలు కొనుగోలు చేస్తోంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ (ఏడీఎస్‌టీఎల్), దానికి 50 శాతం వాటాలున్న హొరైజన్ ఏరో సొల్యూషన్స్ (హెచ్ఏఎస్ఎల్) సుమారు రూ. 820 కోట్లు వెచ్చించనున్నాయి. ఎఫ్ఎస్‌టీసీకి హైదరాబాద్‌తో పాటు గురుగ్రామ్‌లో సిమ్యులేషన్ సెంటర్లు ఉన్నాయి. హర్యానాలోని భివాని, నార్నౌల్‌లో ఫ్లయింగ్ స్కూల్స్ నిర్వహిస్తోంది. సంస్థ 11 అధునాతన ఫుల్ ఫ్లయిట్ సిమ్యులేటర్లు, 17 ట్రైనింగ్ విమానాలు ఉన్నాయి. కమర్షియల్ పైలట్ లైసెన్సులకు శిక్షణ, ప్రత్యేక నైపుణ్యాల కోర్సులను అందిస్తోంది.

## జియో ఖాతాలో మరో 20 లక్షల మంది

**ఢిల్లీ:** ఈ ఏడాది అక్టోబరులో రిలయన్స్ జియో కొత్తగా 19.97 లక్షల మంది మొబైల్ ఖాతాదారులను చేర్చుకుంది. దీంతో సంస్థ మొత్తం చందాదారుల సంఖ్య 48.47 కోట్లకు చేరినట్లు టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ గణాంకాలు స్పష్టం చేశాయి. ఇదే నెలలో ఎయిర్‌టెల్ వినియోగదారులు 12.52 లక్షలు పెరిగి 39.36 కోట్లకు చేరారు. బీఎస్ఎన్ఎల్ కూడా 2.69 లక్షల ఖాతాదారులను చేర్చుకుని, మొత్తం సంఖ్యను 9.25 కోట్లకు పెంచుకుంది. వొడాఫోన్ ఐడియా మాత్రం 20.83 లక్షల మంది ఖాతాదారులను పోగొట్టుకోవడంతో మొత్తం సంఖ్య 20.07 కోట్లకు పరిమితమైంది. మన దేశ మొత్తం టెలిఫోన్ చందాదారుల సంఖ్య 123 కోట్లకు పెరిగింది. ఇందులో వైర్‌లెస్ 118.4 కోట్లు కాగా.. వైర్‌లైన్ చందాదారులు 4.6 కోట్లు.

## పసిడి ధరను నిర్దేశించే స్థాయికి భారత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా పసిడి ధరను నిర్దేశించే స్థాయికి భారత్ త్వరలో ఎదుగుతుందని పరిశ్రమ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. రాబోయే దశాబ్దకాలంలో భారత పసిడి డిమాండ్‌లో 20 శాతం అవసరాలు దేశీయంగా బంగారం మైనింగ్ ద్వారా తీరుతుందని పేర్కొన్నాయి. 2047 నాటికి వికసిత్ భారత లక్ష్యం దిశగా దేశం ముందుకెళ్తున్న నేపథ్యంలో మైనింగ్ చాలా కీలకంగా ఉంటుందని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిర్వహించిన రత్నాభరణాల సదస్సులో పాల్గొన్న సందర్భంగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రీజనల్ సీఈవో సచిన్ జైన్ చెప్పారు. పసిడి మైనింగ్‌లో ఉద్యోగాలు, విదేశీ పెట్టుబడులు గణనీయంగా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దేశీయంగా ప్రస్తుతం చెప్పుకోతగ్గ స్థాయిలో మైనింగ్, గోల్డ్ బ్యాంకింగ్ లేకపోవడం వల్ల వేరే వారు నిర్ణయించిన ధరను భారత్ పాటించాల్సి వస్తోందని, లండన్ ఏఎం, పీఎం బెంచ్‌మార్క్ ధరలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్‌బీఐతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థ కూడా పరివర్తన చెందే కొద్దీ ధరలపై కూడా మనం ప్రభావం చూపగలిగే అవకాశం ఉంటుందని జైన్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే రెండు మూడేళ్లలో భారత్ అంతర్జాతీయంగా కీలకమైన జ్యుయలరీ హబ్‌గా ఎదుగుతుందని చెప్పారు.

## రోజూ రెండు కొత్త ఫార్మసీ స్టోర్లు

### అయిదేళ్లలో 10 కోట్ల మంది వినియోగదార్ల లక్ష్యం

అపోలో హెల్త్‌కో ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ శోభన కామినేని అపోలో హాస్పిటల్స్ గ్రూపు సంస్థ అయిన అపోలో ఫార్మసీ విస్తరణ బాటలో ఉంది. రోజూ 2 కొత్త ఫార్మసీ స్టోర్లు ప్రారంభించాలని, అయిదేళ్లలో 10 కోట్ల మంది వినియోగదార్లను సంపాదించుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. తాజాగా ఈ సంస్థ 7,000 ఫార్మసీ స్టోర్ల సంఖ్యను చేరుకుంది. 7,000వ స్టోర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ప్రారంభించారు. రోజూ తమకు 10 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు లభిస్తున్నాయని అపోలో హెల్త్‌కో ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ శోభన కామినేని తెలిపారు. అపోలో ఫార్మసీ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన అపోలో 24/7 యాప్, దేశంలోని 19,000 పిన్‌కోడ్‌లకు మందులు పంపిణీ చేస్తోందని అన్నారు. అపోలో వైద్యులతో ఆన్‌లైన్ కన్సల్టేషన్, డయాగ్నొస్టిక్, ఆరోగ్య బీమా సేవలనూ అందిస్తున్నట్లు వివరించారు.ఫీజుతో లభించే ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం 'అపోలో సర్కిల్' సభ్యుల సంఖ్య కోటికి చేరుకుందని అపోలో ఫార్మసీ సీఈఓ పి.జయకుమార్ అన్నారు.



## దంచికొట్టిన కోహ్లి, రోహిత్, రాహుల్..

# సౌతాఫ్రికాకు భారీ లక్ష్యం

సౌతాఫ్రికాతో తొలి వన్డేలో భారత్ భారీ స్కోరు సాధించింది. రాంచి వేదికగా నిర్ణీత యాభై ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. తద్వారా సౌతాఫ్రికాతో వన్డేల్లో రెండో అత్యధిక స్కోరును భారత్ నమోదు చేసింది.

**రోహిత్ మెరుపు అర్ధ శతకం**

స్వదేశంలో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రాంచి వేదికగా సౌతాఫ్రికాతో తొలి వన్డే లో టాస్ ఓడిన టీమిండియా.. తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ (18) నిరాశపరచగా.. రోహిత్ శర్మ ధనాధన్ దంచికొట్టాడు. మెరుపు అర్ధ శతకం (51 బంతుల్లో 57) సాధించాడు. మరోవైపు.. రోహిత్‌తో కలిసి వన్‌డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హిట్‌మ్యాన్‌తో కలిసి రెండో వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు.

**కోహ్లి రికార్డు సెంచరీ**

ఈ క్రమంలో 102 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్న కోహ్లి.. ఆ తర్వాత జోరు పెంచాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ (56 బంతుల్లో 60)తో కలిసి ఐదో వికెట్‌కు 76 పరుగులు జోడించిన కోహ్లి.. నండ్రీ బర్గర్ బౌలింగ్‌లో రికెల్టన్‌కు క్యాచ్



ఇచ్చి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 120 బంతులు ఎదుర్కొన్న కోహ్లి 11 ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 135 పరుగులు సాధించాడు. తద్వారా అంతర్జాతీయ కెరీర్‌లో ఓవరాల్‌గా 83వ శతకం, వన్డేల్లో 52వ సెంచరీ నమోదు చేశాడు.

**రాణించిన జడేజా**

మిగిలిన వారిలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) వేగంగా ఆడగా.. రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) విఫలమయ్యారు. ఈ క్రమంలో నిర్ణీత యాభై ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి భారత్ 349 పరుగులు సాధించి.. సౌతాఫ్రికాకు 350 పరుగుల టార్గెట్ విధించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్, నండ్రీ బర్గర్, కార్బిన్ బాష్, ఒట్నీల్ బార్ట్‌మన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. కాగా వన్డేల్లో టీమిండియాకు ఇది రెండో అత్యధిక స్కోరు (349/8). ఇంతకు ముందు 2010లో గ్వాలియర్ వేదికగా టీమిండియా ప్రొటీస్ జట్టుపై మూడు వికెట్ల నష్టానికి 401 పరుగులు (401/3) చేసింది. ఇదిలా ఉంటే.. శుబ్‌మన్ గిల్ మెడ నొప్పి వల్ల వన్డే సిరీస్‌కు దూరం కాగా.. కేఎల్ రాహుల్ టీమిండియాను ముందుకు నడిపిస్తున్నాడు.

## శతక్కొట్టిన అభిషేక్ శర్మ.. సిక్సర్ల వర్షం.. సరికొత్త చరిత్ర

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025 మ్యాచ్‌లో టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ అదరగొట్టాడు. బెంగాల్‌తో ఆదివారం నాటి మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిన ఈ పంజాబ్ కెప్టెన్.. భారీ శతకం బాదాడు. కేవలం 32 బంతుల్లోనే వంద పరుగులు మార్కు అందుకున్నాడు. దేశవాళీ టీ20 క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో భాగంగా ఎలైట్ గ్రూప్-'సి'లో పంజాబ్- బెంగాల్ తలపడ్డాయి. హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ఓపెనర్లు కెప్టెన్ అభిషేక్ శర్మ వికెట్ కీపర్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ ఆది నుంచే బెంగాల్ బౌలర్లపై దాడికి దిగారు. ఆకాశమే హద్దుగా బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ 32 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 52 బంతులు ఎదుర్కొని ఎనిమిది ఫోర్లు, 16 సిక్సర్ల సాయంతో 148 పరుగులు సాధించాడు. అయితే, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ప్రతీక్ ఛటర్జీకి క్యాచ్ ఇవ్వడంతో అభిషేక్ సునామీ ఇన్నింగ్స్?కు తెరపడింది. మరోవైపు.. ప్రభ్‌సిమ్రన్ సింగ్ 35 బంతుల్లోనే 70 పరుగుల సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లతో పాటు 4 సిక్స్‌లు ఉన్నాయి. మిగతా వారిలో రమణ్‌దీప్ సింగ్ (15 బంతుల్లో 39), సన్వీర్ సింగ్ (8 బంతుల్లో 22) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. అన్మోల్‌ప్రీత్ సింగ్ (6 బంతుల్లో 11) కాస్త నిరాశపరిచాడు. ఇక నమన్ ధిర్ (2 బంతుల్లో 7), నేహల్ వధేరా



(2 బంతుల్లో 2) ఆఖరి వరకు అజేయంగా నిలిచారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం ఐదు వికెట్లు నష్టపోయిన పంజాబ్ ఏకంగా 301 పరుగులు సాధించింది. బెంగాల్ బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మొహమ్మద్ షమీ, షక్షైమ్ చౌదరి, ప్రదీప్త ప్రామాణిక్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలో భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగాల్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయి కేవలం 198 పరుగులే చేసింది. పంజాబ్ బౌలర్ల ధాటికి బెంగాల్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టగా.. అభిమన్యు ఈశ్వరన్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఒంటరి పోరాటం చేశాడు. కేవలం 66 బంతుల్లోనే 12 ఫోర్లు, 8 సిక్స్‌లు బాది 130 పరుగులతో అజేయంగా నిలిచాడు. అభిమన్యుకు తోడుగా.. పేసర్ ఆకాశ్ దీప్ (7 బంతుల్లో 31) ఒక్కడే మెరుపు వేగంతో పరుగులు రాబట్టాడు. అయితే, మిగతా వాళ్లంతా చేతులెత్తేయడంతో పంజాబ్ చేతిలో బెంగాల్ ఏకంగా 112 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. నేహల్ వధేరా, గుర్నూర్ బ్రార్ చెరో రెండు.. అభిషేక్ శర్మ ఒక వికెట్ దక్కించుకున్నారు. భారీ సెంచరీతో కదం తొక్కి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అభిషేక్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# స్పోర్ట్స్


## ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆండ్రీ రస్సెల్..

### ఇకపై కొత్త పాత్రలో కనిపించనున్న స్టార్ ఆల్‌రౌండర్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్-2026 ప్లేయర్స్ మినీ వేలానికి ముందు లెజెండరీ వెస్టిండీస్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. ఇటీవల కోల్‌కతా నైట్‌రైడర్స్ రస్సెల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, మినీ వేలంలో రసెల్‌కు భారీ ధర వస్తుందని అంతా భావించారు. కానీ, స్టార్ ఆల్‌రౌండర్ టోర్నీకి వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరుగనున్నది. 2014 నుంచి కేకేఆర్ ఫ్రాంచైజీలో ఉన్న రస్సెల్ త్వరలో కొత్త పాత్రలో కనిపించనున్నాడు. ఇకపై కేకేఆర్ కోచింగ్ స్టాఫ్‌లో భాగం కానున్నాడు. పవర్ కోచ్‌గా కేకేఆర్ నియమించింది. 'తాను ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతున్నాను. ఐపీఎల్ ఒక అద్భుతమైన ప్రయాణం. 12 సంవత్సరాల జ్ఞాపకాలు. కేకేఆర్ ఫ్యామిలీ నుంచి చాలా ప్రేమ ఉంది. నేను ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర లీగ్‌లలో సిక్సర్లు కొట్టడం, వికెట్లు తీయడాన్ని కొనసాగిస్తాను. ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కేకేఆర్‌ను వదిలి వెళ్లడం లేదు. మీరు నన్ను కొత్త పాత్రలో చూస్తారు. 2026లో కేకేఆర్ సపోర్ట్ స్టాఫ్‌లో పవర్ కోచ్‌గా పని చేస్తాను. కొత్త అధ్యాయం. కానీ, అదే శక్తి, ఎల్లప్పుడూ నైట్ రైడర్స్‌లో భాగం' అని పేర్కొన్నాడు. కరేబియన్‌కు చెందిన మరో లెజెండరీ టీ20 క్రికెటర్ కీరన్ పొలార్డ్ అడుగుజాడల్లో నడుస్తున్నాడు. పొలార్డ్ ముంబయి ఇండియన్స్‌కు బ్యాటింగ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. గతంలో ముంబయి జట్టు తరఫున చాలాకాలం ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. 37 సంవత్సరాల రస్సెల్ 11 సంవత్సరాల పాటు కేకేఆర్ తరఫున ప్రాతినిథ్యం వహించారు. 2014లో ఫ్రాంచైజీలో చేరాడు, జట్టులో కీలక ఆటగాళ్లలో రస్సెల్ ఒకడు. రస్సెల్ కేకేఆర్ తరఫున 133 మ్యాచులు ఆడాడు. 2014, 2024లో కేకేఆర్ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌కు ముందు మెగా వేలానికి ముందు రస్సెల్‌ను రూ.12 కోట్లకు కేకేఆర్ నిలుపుకుంది. గత సీజన్‌లో ప్రదర్శన ఆకట్టుకోలేక పోవడంతో కేకేఆర్ అతన్ని విడుదల చేయాలని నిర్ణయించింది. 2025 సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లో 167 పరుగులు చేసి, ఎనిమిది వికెట్లు పడగొట్టాడు.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. మూడు రోజుల్లో ఎన్ని కోట్లంటే?




టాలీవుడ్ హీరో రామ్ పోతినేని నటించిన లేటేస్ట్ మూవీ ఆంధ్ర కింగ్ తాలూకా. అభిమానుల భారీ ఆశలు పెట్టుకున్న ఈ సినిమా నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజైంది. మొదటి రోజే మిక్స్‌డ్ టాక్ రావడంతో వసూళ్ల పరంగా నిరాశపర్చింది. తొలి రోజు కేవలం రూ.4 కోట్లకు పైగా కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. ఇక వీకెండ్ కలిసి రావడంతో వసూళ్లు కాస్తా పెరిగినట్లు తెలుస్తోంది. ఈ మూవీ రిలీజైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.16.5 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. మూడో రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.5 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించింది. నెట్ వసూళ్ల పరంగా చూస్తే రూ.10 కోట్ల మార్క్‌ను దాటేసింది.

అయితే మేకర్స్ అంచనాలకు తగ్గట్టుగా వసూళ్ల రాబట్టడంలో ఆంధ్ర కింగ్ సక్సెస్ కాలేకపోయాడు. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ సాధించాలంటే ఇప్పటికే 50 కోట్ల గ్రాస్ వసూలు చేయాలి. కానీ మూడు రోజులైనా ఆ మార్క్ దరిదాపుల్లోకి కూడా వచ్చేలా కనిపించడం లేదు. దీంతో ఈ మూవీ వసూళ్లపై మేకర్స్ ఆందోళన చెందుతున్నారు. కాగా.. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా కనిపించగా.. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెరకెక్కించారు.



# 'ది రాజా సాబ్' పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యం ప్రభాస్ అభిమానుల్లో ఆందోళన!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టుల్లో నటిస్తూ తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్నారు. అదే సమయంలో ప్రేక్షకులు అతని ప్రతి సినిమా కోసం అపారమైన ఆసక్తితో ఎదురు చూస్తారు. ప్రభాస్ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఒకటైన 'ది రాజా సాబ్' త్వరలో విడుదల కావాల్సి ఉంది. రొమాంటిక్, హారర్, కామెడీ కలిసిన యూనిక్ జానర్‌లో దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మొదటి నుంచే సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రభాస్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారని సమాచారం రావడంతో ఈ సినిమా పైన హైప్ ఇంకా పెరిగింది. మొదట ఈ సినిమా డిసెంబర్ 5, 2025న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ తర్వాత విడుదల తేదీని సంక్రాంతి 2026 జనవరి 9కు మార్చారు. అయితే ఈ తేదీ కూడా ఖరారు కాలేదని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారమవుతోంది. ఈ అనుమానాల నడుమ మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేసి "సంక్రాంతికే వస్తున్నాం" అని క్లారిటీ ఇచ్చారు. అయినప్పటికీ ఇండస్ట్రీలో మాత్రం సరికొత్త మాటలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీలో వినిపించే టాక్ ప్రకారం థియేట్రికల్, ఓటీటీ, సాటిలైట్ రైట్స్ వంటి కీలక డీల్స్ ఇంకా ఫైనల్ కాలేదట. ప్రభాస్ సినిమాలపై సాధారణంగా భారీ క్రేజ్ ఉండే నేపథ్యంలో ఇది కొంచెం ఆశ్చర్యకరంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లు రిస్క్ తీసుకోవడానికి మొహమాటపడుతున్నా రని, సినిమా బజ్ ఆశించిన స్థాయిలో లేదని, కావలసిన రేంజ్‌లో ఆఫర్లు రాలేదని సమాచారం ప్రభాస్ నటించే 'స్పిరిట్' సినిమాకు ఇప్పటికే ?160 కోట్ల భారీ ఓటీటీ డీల్ కుదిరినట్లు వార్తలు వచ్చాయి. అయితే 'రాజా సాబ్' విషయంలో ఇంకా ఓటీటీ ఒప్పందం జరగకపోవడం చర్చనీయాంశమైంది. ఈ సినిమాకు విపరీతంగా %ఎఖీశ% ఉండటం వల్ల పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవుతున్నాయట. గ్రాఫిక్స్ వర్క్ పూర్తికాకపోవడం కూడా విడుదల తేదీపై ప్రభావం చూపుతోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ మంచి స్పందన తెచ్చుకున్నప్పటికీ, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయలేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనితో సినిమా నిజంగా సంక్రాంతికే వస్తుందా? లేక వాయిదా పడుతుందా? అనే సందేహాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి.




## ఓటీటీలోకి రష్మిక మందన్నా 'ది గర్ల్ ఫ్రెండ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'ది గర్ల్ ఫ్రెండ్' ఓటీటీలోకి రావడానికి సిద్ధమవుతోంది. థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, మరియు హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్థమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.



## కెరీర్‌లో తొలిసారి.. ఘోస్ట్‌గా కనిపించబోతున్న దీపికాపదుకొనే!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి దీపికా పదుకొనే ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీలో మెరిసిన ఈ బ్యూటీ సీక్వెల్‌లో నటించేందుకు మాత్రం నో చెప్పిందని తెలిసిందే. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో రాబోతున్న స్పిరిట్ ఆఫర్‌ను కూడా వద్దని చెప్పింది. ఈ భామ కెరీర్‌లో తొలిసారి డిఫరెంట్ రోల్ చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలువనుందన్న వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించనున్న రెండు కొత్త ప్రాజెక్టుల్లో దీపికా పదుకొనే బెంగాలీ ఘోస్ట్ (దెయ్యం) శాఖ్‌చునిగా కనిపించనుందట. ఈ బ్యానర్‌లో మ్యాడ్ డాక్ హార్రర్ కామెడీ యూనివర్స్ సూపర్ పాపులారిటీ ఉందని తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈ టాప్ బ్యానర్ ఇటీవలే రెండు సినిమాల కోసం దీపికాపదుకొనేను సంప్రదించాయట. అయితే నిర్ణయం తీసుకోవాలంటే మొత్తం స్క్రిప్ట్ కావాలని అడిగినట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. ఇప్పటివరకు అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. తాజా వార్తలు గమనిస్తే దాదాపు ఈ సినిమాలు ఫైనల్ అయినట్టేనని అర్థమవుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే దీపికా పదుకొనే కెరీర్‌లోనే ఇది కొత్త చాప్టర్ కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజా ప్రాజెక్టులతో మ్యాడ్ డ్యాక్ ఫిలిమ్స్ హార్రర్ కామెడీ యూనివర్స్ మరింత విస్తరించనుందని అర్థమవుతోంది. దీపికాపదుకొనే ప్రస్తుతం ఆట్లీ–అల్లు అర్జున్ కాంబోలో రాబోతున్న ప్రాజెక్టులో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.

## నిర్మాతగా కిరణ్ అబ్బవరం.. లవ్ సాంగ్ వచ్చేసింది!




టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మిస్తోన్న తాజా చిత్రం తిమ్మరాజుపల్లి టీవీ. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ పీరియాడికల్ మూవీలో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేసిన సాయితేజ్ హీరోగా నటిస్తున్నారు. కేఏప్రోడక్షన్స్ పతాకంపై ఈ మూవీని నిర్మిస్తున్నారు. కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు ఆన్‌లైన్ ఎడిటింగ్ చేసిన వి. మునిరాజు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చిన్ని చిన్ని అంటూ సాగే ఫస్ట్ సింగిల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈ లవ్ అండ్ రొమాంటిక్ సాంగ్ ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఈ పాటకు సనారే లిరిక్స్ అందించగా.. హరిణి ఇవటూరి, పవన్ కల్యాణ్ పాడారు. ఈ సాంగ్‌కు వంశీకాంత్ రేఖన సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రంలో వేదశ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో ప్రదీప్ కొట్టె, తేజ విహాన్, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేశ్, సత్యనారాయణ వడ్డాది, మాధవి ప్రసాద్, టీవీ రామన్, చిట్టిబాబు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు!

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణించారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్ బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి. ఇమ్రాన్ ఖాన్




జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది. 72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

## హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం

# విచారణలో విస్తుపోయే నిజాలు

**శ్రీనగర్ :** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ- నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది.డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. డ్రోన్లలో పేలుడు పదార్థాలను ఎలా అమర్చాలో తెలిపే వీడియోలు కూడా లభించాయి. వీటిని ఒక యాప్ ద్వారా తన సహచరులకు డానిష్ పంపినట్లు సమాచారం. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన



సంగతి తెలిసిందే.ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. ఇవి గైడెడ్ మిస్సైల్స్‌కు తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయాలు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. హమాస్ వీటిని పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఎందుకంటే ఇవి విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేసి, వేగంగా నష్టాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు.జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్టు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను తయారు చేయడానికి ప్రయత్నించడం వంటివి చేశాడని ఎన్ఐఏ తెలిపింది. భారీ బ్యాటరీలతో శక్తివంతమైన డ్రోన్లను తయారు చేయడానికి ప్రయత్నించాడని, కెమెరాలతో పాటు ఎక్కువ బరువున్న బాంబులను వాటి ద్వారా తీసుకెళ్లొచ్చని సమాచారం. చిన్న, ఆయుధాలు అమర్చిన డ్రోన్లను తయారు చేయడంలో అతడికి అనుభవం ఉందని తెలిసింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

# పార్లమెంట్‌ను కుదిపేసిన సంచార్ సాథీ


**న్యూఢిల్లీ :** భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్రం వెలువరించిన ఉత్తర్వులపై దుమారం రేగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఈ ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. తప్పనసరిగా ఫోన్‌లో ఉండాలనే ఆదేశాలు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, వినియోగదారుల కదలికలపై నిఘా పెడుతుందని విమర్శించాయి. అయితే, అవసరం లేదనుకుంటే యాప్‌ను తొలగించుకోవచ్చని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.' సంచార్ సాథీ ' అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేని ఆరోపిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో మంగళవారం తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు సభా కార్యక్రమాలను అడ్డుకోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకుంది. ఈ అంశంపై వాయిదా తీర్మానం పెట్టిన కాంగ్రెస్.. సంచార్ సాథీపై విస్తృత చర్చ జరపాలని డిమాండ్ చేసింది.ఫోన్ యూజర్ల కదలికలు, సందేశాలు, కాల్స్‌పై నిఘా పెడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇదొక డిస్టోపియన్ టూల్ అని దుయ్యబట్టారు. ప్రతి భారతీయుడిపైనా నిఘా పెట్టడమే కాకుండా వారి ఆర్థిక హక్కులపై దాడిగా వేణుగోపాల్




అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇది దారుణమైన పరిణామని, భవిష్యత్తుల్లో నియంతతృత్వానికి దారితీస్తుందని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ధ్వజమెత్తారు. ప్రజల గోప్యతను హరిస్తుందని దుయ్యబట్టారు. అలాగే, టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ కూడా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవసరం లేదనుకుంటే యూజర్లు సంచార్ సాథీ యాప్‌ను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 'దాన్ని యాక్టివేట్ చేయకండి (సంచార్ సాథీ). యాప్‌ను మీ ఫోన్‌లో ఉంచడం.. తొలగించడం అంతా మీ ఇష్టం. ఉదాహరణకు మీరు ఫోన్ కొన్నప్పుడు, చాలా యాప్ లు ముందే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి.. గూగుల్ మ్యాప్స్ కూడా వస్తుంది.. గూగుల్ మ్యాప్స్‌ను వాడకూడదు అనుకుంటే దాన్ని తొలగించుకోవచ్చు' అని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ల నుంచి గూగుల్ మ్యాప్‌లను డిలీట్ చేయడం సాధ్యం కాదు. కానీ, దాన్ని డిసేబుల్ చేయవచ్చు. ఐఫోన్లలో మాత్రం గూగుల్ మ్యాప్స్‌ను పూర్తిగా డిలీట్ చేయొచ్చు. మంత్రి మాత్రం సంచార్ సాథీకి సంబంధించిన అపోహలను తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. "ఇది వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశం. ఇందులో ఏది తప్పనిసరి కాదు. ఇష్టం లేకుంటే మీరు రిజిస్టర్ చేసుకోవద్దు.. అది అలా డార్మెంట్‌గా ఉంటుంది. మీకు డిలీట్ చేయాలనిపిస్తే, డిలీట్ చేయండి. కానీ దేశంలోని ప్రతి వ్యక్తికి మోసాల నుంచి తమను రక్షించడానికి ఒక యాప్ ఉందని తెలియదు. అందుకే ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేయడం మా బాధ్యత' అని ఆయన కేంద్రం మార్గదర్శకాలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## పుతిన్‌కు ఫుడ్, వాటర్, టాయ్ లెట్స్ అన్నీ రష్యా నుంచే

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది.విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందుకోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు.పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్-96-300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్'



అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు.పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు. ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగలదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుండా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయానికొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్



**ఢిల్లీ:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది. గత కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరంపరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టారు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెంట్రల్ సెక్రటేరియట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది. 'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు) వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు.

## ఇక హైవేలపై జర్నీ సేఫ్..!



దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితంగా మార్చే లక్ష్యంతో కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఎంవోయూ ప్రకారం.. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, పొగమంచు, రోడ్లపైకి పశువులు, సడెన్ డైవర్షన్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు. ఈ వ్యవస్థతో కొత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది. ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు స్వీకరిస్తారు. దాంతో ప్రయాణికులు తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకరమైన ప్రాంతాల్లో జాగ్రత్తగా నడిపేందుకు అవకాశం ఉంటుంది. ఈ సర్వీస్‌ని క్రమంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్, హైవేయాత్ర యాప్, నేషనల్ హైవే ఎమర్జెన్సీ నంబర్ 1033తో అనుసంధానిస్తారు. ఈ ఆటోమేటిక్ అలర్ట్ సిస్టమ్ తొలి దశ ఎంపిక చేసిన ఎన్‌హెచ్‌ఏఐ ప్రాంతీయ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానున్నది. ఈ ట్రయల్స్ ప్రమాద ప్రదేశాలను గుర్తించడంతో పాటు వారికి ఎలాంటి హెచ్చరికలు పంపాలో నిర్ణయిస్తారు. ఆ తర్వాత జాతీయ రహదారి నెట్‌వర్క్‌కు విస్తరిస్తారు. ఇప్పటికే ఉన్న అన్ని నిబంధనలు, డేటా ప్రొటెక్షన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉంటుందని హైవేస్ అథారిటీ స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇతర టెలికాం కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో చేర్చనున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ, జియో మధ్య ఈ ఎంవోయూ జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా మార్చే దిశగా కీలకమైన ముందడుగని.. ఇకపై ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేకుండానే ఆయా రోడ్లపై డ్రైవర్లు రియల్ టైమ్ ద్వారా హెచ్చరికలను అందుకోనున్నారు. దాంతో ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం



**ఢిల్లీ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది. రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137